RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com
ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 243 శనివారం, జనవరి 17 2026, పేజీలు - 8 వెల : 3/-




## తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కడతాం

# ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం

**ఆదిలాబాద్ జిల్లా :** తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారి నిర్మల్‌కే వచ్చానని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే ముఖ్యమంత్రి అయినట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో మొదటి బహిరంగసభ పెట్టామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అని జల్, జంగల్, జమీన్ అంటూ కుమరంభీం కొట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదని తెలిపారు. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు ఇచ్చి, పారిశ్రామికంగా ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారుమాజీ సీఎం కేసీఆర్ అనుకుంటే పదేళ్ల పాలనలో ఆదిలాబాద్ అభివృద్ధి చెందేదని రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ లేదని వెంటనే వర్సిటీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బాసర ఐఐఐటీలోనే యూనివర్సిటీని ప్రారంభిస్తామన్న సీఎం నిర్మల్‌లో అడ్వాన్స్?డ్? టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కడతాం : తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే, ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు ఎయిర్‌పోర్టు తీసుకొస్తామని, ఎర్రబస్సురాని



చోటుకు ఎయిర్‌బస్‌ను తీసుకొస్తామని అన్నారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దామని చెప్పారు. ఎయిర్‌పోర్టు కోసం 10 వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యమన్నారు. ప్రతి 3 నెలలకు ఒకసారి మోదీని కలుస్తున్నామని, రాష్ట్ర బీజేపీ నేతలు కూడా రాష్ట్రానికి ప్రాజె క్టులు, నిధులు తేవాలని కోరారు.అభివృద్ధి, నిధుల కోసం ఎవరినైనా కలవడానికి తాను సంకోచించనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రధానికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చామని, అడగాల్సిన ప్రాజెక్టులు అడిగామన్నారు. పదేళ్లపాటు కేంద్రప్రభుత్వాన్ని గత ప్రభుత్వం ఏమి అడగలేదని, అలా చేస్తే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. గత పాలకులు చేసిన అప్పులు ఉరితాడై ప్రభుత్వం ఊపిరి పోతుందని విమర్శించారు. ప్రధాని మోదీని పదే పదే కలుస్తున్నానని కొంతమంది విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ప్రధానిని కలిస్తే తప్పేంటి : రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇచ్చేది కేంద్రం, ప్రధాని కాదా అని ప్రశ్నించారు. ప్రధానిని కలవ కపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి అని మండిపడ్డారు. నాగోబా జాతరకు రూ.22 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని, సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్ల కేటాయించి పునర్నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందని, పెట్టుబడుల కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు సీఎం తెలిపా రు. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇస్తే సలహాలు ఇవ్వాలి లేకుంటే ఫామ్‌హౌస్‌లో కూర్చోవాలని పరోక్షంగా విమర్శించారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. రూ. వేల కోట్లు దోపిడీ చేశారని మండిపడ్డారు.

## స్టార్టప్ ఇండియా విప్లవంగా

# మారింది

**- కంఫర్ట్ జోన్‌లో జీవించే ఆలోచన భారతీయ యువతకు లేదు**

**న్యూ ఢిల్లీ :** రాబోయే పదేళ్లలో స్టార్టప్స్, టెక్ విభాగాల్లో ప్రపంచ అగ్రగామిగా భారత్‌ను నిలపడమే లక్ష్యమని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్యం దిశగా భారతీయ స్టార్టప్‌లు వైవిధ్యంతో, సాహసోపేతంగా పురోగమిస్తాయనే పూర్తి విశ్వాసం తనకు ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై భవిష్యత్ వ్యూహాన్ని కలిగిన దేశాలకే ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. 'నేషనల్ స్టార్టప్ డే' సందర్భంగా శుక్రవారం దిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు.



2014లో దేశంలో 4 యూనికార్న్‌లే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 125కు చేరిందన్నారు. పదేళ్ల క్రితం 500 స్టార్టప్‌లే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 2 లక్షలు దాటిందన్నారు. ఒక్క 2025 సంవత్సరంలోనే 44వేల స్టార్టప్‌లు రిజిస్టర్ అయ్యాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ భారత్‌లోనే ఉందన్నారు. 'నేషనల్ స్టార్టప్ డే' వేడుకకు హాజరైన స్టార్టప్‌ల వ్యవస్థాపకులను చూస్తుంటే, తనకు నవ్య భారత్, వికసిత భారత్ కనిపిస్తోందని మోదీ వ్యాఖ్యానించారు.కంఫర్ట్ జోన్‌లో జీవించే ఆలోచన యువతకు లేదు!"స్టార్టప్ ఇండియా మిషన్ వేగాన్ని పుంజుకుంటోంది. అదొక విప్లవంగా మారింది. ఇక కంఫర్ట్ జోన్‌లో జీవించే ఉద్దేశం భారతీయ యువతకు లేనే లేదు. నూతన లక్ష్యాలతో సరికొత్త ఎత్తులకు ఎదగాలని వారు కోరుకుంటున్నారు.

## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

# - సుప్రీం కోర్టులో విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, జనవరి 16:** బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచు తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటి



వరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు.గత ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు.

## ఒక్క వాయిదా పడినా

# వచ్చేస్తున్నారు

**- ఆర్టికల్ 32 దుర్వినియోగమవుతోంది**



**న్యూ ఢిల్లీ :** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద పిటిషన్లు దాఖలు చేసే హక్కును దుర్విని యోగం చేస్తున్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. బాంబే హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉం డగానే, ప్రాథమిక హక్కుల ఉల్లంఘనపై ఆర్టి కల్ 32 కింద నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టులో విచారణ కొనసాగుతున్న సమయంలోనూ ఆర్టికల్ 32 కింద పిటిషన్లు దాఖలు చేయడం సరికాదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ తో కూడిన ధర్మా సనం స్పష్టం చేసింది.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా

# స్వర్ణ చంద్రగిరి మండలం

**తిరుపతి, జనవరి 15:** తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు స్వర్ణ చంద్రగిరి ప్రణాళికని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నారావారిపల్లెలో ప్రకటించారు. స్వర్ణనారావారిపల్లె తరహాలో స్వర్ణ చంద్రగిరికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. స్వర్ణకుప్పం, నారావారిపల్లె తరహాలోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణ చంద్రగిరి మండలాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. ఇందుకు వీలుగా ప్రణాళికలను అమలు చేయాలని




ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.చంద్రగిరి మండలంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఈ అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. గత ఏడాది సంక్రాంతికి కందులవారిపల్లి, చిన్న రామాపురం, ఎ రంగంపేట గ్రామాలను కలిపి స్వర్ణ నారావారిపల్లె కార్యక్రమానికి ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఏడాదిలోనే అద్భుతమైన ఫలితాలు వచ్చాయి.ఏడాది కాలంలోనే అన్ని ఇళ్లకూ నూటికి నూరు శాతం సౌర ప్యానెళ్లను అమర్చడం ద్వారా ఇంధన స్వయం సమృద్ధిని సాధించింది. తద్వారా ప్రతి ఇంటికీ ఉచితంగానే విద్యుత్ వెలుగులు వచ్చాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పాడి పరిశ్రమను ప్రోత్సహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ తదితర ప్రణాళికల ద్వారా వారి తలసరి ఆదాయం 20 శాతం మేర పెరిగింది.మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా ప్రత్యేక స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ కార్యక్రమాలను కూడా సమర్ధవంతంగా అమలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రతి లబ్దిదారుడికి చేరేలా చేయటంతో పాటు మౌలిక సదుపాయాల కల్పించారు.ఇప్పుడు ఇదే స్ఫూర్తితో చంద్రగిరి మండలం అంతటా ఈ ప్రాజెక్టును విస్తరించాలని నిర్ణయించారు. ఏడాది లోపు నిర్దేశించుకున్న ఫలితాలు సాధించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

**ఖమ్మం, జనవరి16 :** రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వానాకాలం 2025-2026 సీజన్‌లో మీరా ద్వారా కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. శుక్రవారం.. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు



లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, టీజీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో మీరా కొనుగోళ్లు ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,99,393 ఎకరాల్లో కందులు సాగవుతున్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల.కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..వాస్తవానికి సుమారు 2,99,635 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేశామని తుమ్మల తెలిపారు. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ. 8,000 మీరా నిర్ణయించామన్నారు. అయితే.. ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 7,200 వరకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1,71,310 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని వివరించారు. 2025 డిసెంబర్ 27 నుంచి 2026 మార్చి 26 వరకు కొనుగోళ్లు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 82 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించామని తెలిపారు. ఇప్పటికే 13 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు. జనవరి 16 నాటికి 32 మంది రైతుల నుంచి 30.25 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగుతాయనే అంచనా వేశామని వెల్లడించారాయన.మధ్యవర్తులకు పంటను అమ్మొద్దు..వీటి మొత్తం విలువ రూ. 0.24 కోట్లు ఉంటుందని అంచనా వేశామని పేర్కొన్నారు మంత్రి. నారాయణపేట జిల్లాలో కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఆయా పంటల రాకల ఆధారంగా ఇతర జిల్లాల్లోనూ దశలవారీగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాతలు మధ్యవర్తులకు పంటను అమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. టీజీ మార్క్‌ఫెడ్ కేంద్రాలకు మాత్రమే పంటను తీసుకురావాలని సూచించారు. కొనుగోలు మొత్తాన్ని డీబీటీ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు భరోసానిచ్చారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, జనవరి16 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. తాను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి మెట్రో రెండో దశ నిర్మాణం గురించి చర్చించానని వివరించారు కిషన్‌రెడ్డి.లావాదేవీలు పూర్తి చేయాలి.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని.. అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందనీ కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.అధికారుల పేర్లను పంపించాలి..ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. అదే విధంగా.. వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలను

# హింసిస్తున్నారు



**బెంగాల్ :** బీజేపీ పాలిత రాష్ట్రాలపై పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు వలస వెళ్లిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన కార్మికులు తీవ్ర వేధింపులకు గురవుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఉత్తర బంగాల్?లో మమత ఈ మేరకు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉత్తర బెంగాల్ పర్యటనకు వెళ్లే ముందు ఆమె కోల్‌కతాలో మీడియాతో మాట్లాడారు.మరోవైపు, బంగాల్‌లో అల్లర్లు ప్రేరేపించడానికి బీజేపీ ప్రణాళికలు వేస్తోందని మమత ఆరోపించారు. ఎందుకంటే రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి ఖాయమని వారికి ఇప్పటికే అర్థమైపోయిందన్నారు. అదేవిధంగా బంగాల్?లో కొనసాగుతున్న ఎస్?ఐఆర్? ప్రక్రియపై కూడా మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. ఎస్?ఐఆర్? వల్ల రాష్ట్రంలో దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఈసీ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, అప్పుడే ప్రజలు వారిని గౌరవిస్తారని మమత పేర్కొన్నారు.

# ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం : సర్పంచ్ స్వరూప నవీన్ గౌడ్

- ఇమంపూర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించిన సర్పంచ్..
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన: సర్పంచ్ పాలక వర్గం సభ్యులు




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మండలం ఇమంపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామంలోని మహిళలు చిన్నారులతో కలిసి ముగ్గుల పోటీలను గ్రామ సర్పంచ్ బక్క స్వరూప నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించరు. ముగ్గుల పోటీలలో గ్రామానికి చెందిన యువతులు, గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంతో ముగ్గుల పోటీలలో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసి రోజంతా సరదాగా గడిపారు, గెలుపొందిన విజేతలకు మరియు పాల్గొన్న వారికి సర్పంచ్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు మహిళలు చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగారెడ్డిపేట్ ముగ్గుల పోటీలో మొదటి విజేత వర్గాంటి అంజలి భవాని

- బహుమతులు అందజేసిన సర్పంచ్ పెంటా గౌడ్, పాలక వర్గం సభ్యులు




**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తానని లింగారెడ్డి పేట్ సర్పంచ్ శివ్వగొని పెంటా గౌడ్ తెలిపారు .సంక్రాంతి పర్వ దినం పురస్కరించుకొని మనోహరబాద్ మండలంలోని లింగరెడ్డి పేట గ్రామంలో సర్పంచ్ పెంట గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలో రంగురంగుల ముగ్గులు వేసి ఆకర్శించారు అందులో గెలిచిన మొదటి బహుమతి వర్గాంటి అంజలి భవాని, రెండో బహుమతి కళ్యాణి రేణుక, మూడో బహుమతి మాళవిక ఐశ్వర్య లకు బహుమతులు అందజేశారు, కౌన్సిలేషన్ బహుమతిగా పోటీలలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ రోజున ముగ్గుల పోటీలు నిర్వహిస్తానని సర్పంచ్ పెంట గౌడ్ అన్నారు,. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మన్నే లక్ష్మి వెంకటేష్,పాలక వర్గం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొనయిపల్లి లో ఘనంగా ముగ్గుల పోటీలు

మన సంప్రదాయాలను మరవద్దు : సర్పంచ్ మన్నే కళ్యాణ్




**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ మన్నే కళ్యాణ్ ఆధ్వర్యంలో మొదటిసారి ముగ్గుల పోటీలు నిర్వహించారు, ముగ్గుల పోటీలలో గ్రామ యువతులు, మహిళలు ఎంతో ఉత్సాహంతో ఆకర్షణీయమైన రంగురంగుల ముగ్గులు వేశారు, పోటీలు గెలుపొందిన వేజేతలకు ప్రథమ బహుమతిగా 3000-/ రూపా యలు, రెండవ బహుమతి 2000-/ మూడవ బహుమతి 1000-/ రూపాయల నగదు రూపంలో బహుమతులు అందజేశారు, గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించినందుకు గ్రామస్తు లు సర్పంచ్ ను అభినందించారు,అనంతరం గ్రామస్తులతో కలిసి సరదాగా గాలిపటాలను ఎగరవేసిన సర్పంచ్ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన పురం మహేష్



**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను శుక్రవారం రోజున మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్, రంగాయపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం తో కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ బిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడాలని హరీష్ రావు అన్నారని తెలిపారు..

# బండా బావి ప్రాంతం లో నీ మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరి దశ డిజైన్ ను పరిశీలించినా

- జిజిహెచ్ఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, ప్రభుదాస్ కార్పొరేటర్.




**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** ఉప్పల్ నియోజకవర్గ మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని బండబావి ప్రాంతాన్ని జిహెచ్ఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా సందర్శించి, అక్కడ నిర్మించబోయే మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరి దశ డిజైన్‌ను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ, బండబావి ప్రాంతంలో మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రెండు దశలుగా ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. మొదటి దశ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అప్పటి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ చొరవతో అనుమతులు లభించాయని చెప్పారు. రెండవ దశ అనుమతుల కోసం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్‌కు ప్రతిపాదన పంపించాలని కోరిన నేపథ్యంలో, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా బండబావి ప్రాంతాన్ని సందర్శించి డిజైన్‌ను పరిశీలిం చారని వివరించారు. డిజైన్‌ను పరిశీలించిన అనంతరం జోనల్ కమిషనర్ రాధిక గుప్తా త్వరలోనే మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకుం టామని సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు. బండబావి ప్రాంత అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టు కోసం కృషి చేస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్, ఆర్ వి కర్ణన్ ,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రణాళిక ప్రకారం పనులు త్వరగా ప్రారంభమయ్యేలా సహకరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానందం, సూపరింటెండెంట్ ఇంజనీర్ హరికిషోర్, డీఈ ఉమా మహేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రామప్ప గుట్టపై బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** స్వయంభూ శ్రీ రామ లింగేశ్వర స్వామి మొక్కిన కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామి అయలన్నీ దర్శించుకోవడం జరిగింది అని సిద్ధిపేట జిల్లా బిజేపీ పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్,బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు నత్తి మల్లేష్ అన్నారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తూప్రాన్ పరిధిలోని ఇస్లాంపూర్ రామప్ప ఆలయంలో ప్రతి ఏటా ఘనంగా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఎంతో ఘనంగా బండ్లు, బోనాలు తిరగడం జరుగుతాయి ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ ఎత్తున ప్రజలు భక్తులు వస్తారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్, బిజెపి జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..జిల్లా నాయకులు, మనోహరబాద్ మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో మాఘమాసకు ఏర్పాట్లు సిద్ధం అదనపు ఎస్పి. మహేందర్.




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** మాఘ అమావాస్య సందర్భంగా, మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గారు ఏడుపాయల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా, బ్యారికేడింగ్, పార్కింగ్ ప్రదేశాలు, భక్తులు ఉపయోగించే క్యూలైన్‌ల నిర్వహణను సమీక్షించారు. మొత్తం బందోబస్తు సుమారు 250 మంది సిబ్బందితో ఏర్పాటు చేయబడిందని తెలిపారు.నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోకి, భక్తులు తెలియని లోతట్టు ప్రదేశాలకు వెళ్లకూడదని, పోలీసులు సూచించిన సురక్షిత ప్రదేశాల్లోనే స్నానాలు చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, దేవాలయం ప్రాంగణంలో భక్తులు దర్శించుకునే క్యూలైన్‌లను పరిశీలించారు. భక్తులు స్నానం చేసే ప్రమాదకర ప్రాంతాలను సూచించే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని ఏర్పాట్లను జాగ్ర త్తగా అమలు చేయాలని అదనపు ఎస్పీ గారు అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారి వెంట మెదక్ రూరల్ సీఐ జర్జ్, కూల్చారం ఎసై అహ్మద్ మోహినొద్దీన్ పాల్గొన్నారు

# దేశం కోసం ప్రాణాలర్పించిన భారత సైనికులను మరిచిపోవద్దు.

- శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్
- ఘనంగా ఆర్మీ డే వేడుకలు





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను ప్రతి భారతీయుడు రోజు తలుచుకోవాలని అలాగే దేశం కోసం సమాజం కోసం పనిచేయాలని, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నాడు ఆర్మీ డే దినోత్సవాన్ని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ కార్యాలయం వద్ద సైనికులతో కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించే జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ దేశానికి ఇంటికి ఉపయోగపడని దేహం వ్యర్థం అని కాబట్టి నేటి ప్రతి యువతీ యువకులు పుట్టినా ఊరుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు భారతదేశానికి పేరుకు తీసుకొచ్చే విధంగా ముందుకు పోవాలన్నారు. ఇటీవల జరిగిన పహాల్గం దాడి పోరులో ఆపరేషన్ సింధూర్ పేరిట భారత ఆర్మీ పాకిస్తాన్ ముస్కార స్థావరాలను మట్టి కరిపించిన మహిళ అదుకారులు విషయంలో యామిక సింగ్, సానియా కురిశి విజయకేతనం ఎగురవేశరన్నారు. భారత ప్రధాని మోడీ తీసుకున్న సాహసోపేతమైన ఈ నిర్ణయాన్ని ప్రపంచం అభినంధించిదని తెలిపారు. 10 సంవత్సరాలుగా ఆర్మీ డే దినోత్సవం ను నిర్వహిస్తున్నందుకు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులందరూ ఎంతో సంతోషపడుతున్నారని నరేష్ కుమార్ తెలిపారు. అనంతరం వచ్చిన పిల్లలకు విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగింది. అనంతరం సైనికులు మాట్లాడుతూ పండుగ రోజు అందరు గాలిపటాలు ఎగరేసుకుంటూ తమ తమ కార్యక్రమాలలో నిమగ్నమై ఉంటారని కానీ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాత్రం మిలటరీ వాళ్ళను వెతికి ఒక వద్ద పోగుచేసి మిలిటరీ వాళ్లకు సన్మాన కార్యక్రమం చేసి దేశ భద్రతల కోసం పనిచేస్తున్న త్యాగాలను 10 మందికి చెప్పేందుకు కృషి చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ వేనేంద్ర చారి, వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, జాయింట్ సెక్రటరీ రవీందర్ యాదవ్, సభ్యులు కళావతి, నాగమణి మురళీకృష్ణ విజయ్, ఫణిందర్ మరియు ఆర్మీ అధికారులు, సైనికులు, కాలనీవాసులు జంగయ్య, కావ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజంలో ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి సంబరాల ఉత్సవంలో భాగంగా అన్మిశెట్టి జయప్రకాష్ మరియు యువకులతో కలసి గాలిపటాలు ఎగరవేసిన సంక్రాంతి ప్రాముఖ్యతను చాటిచెప్పరు ,వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు వీరుకుమార్ నగేష్ వినోద్, పవన్ రామకృష్ణ గ కనుమ పండుగ గాలిపటాలుసందర్భంగా ఎగిరివేశారుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 18న చలో ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ పిలుపు



**మెదక్ రూరల్ జనవరి 16 :** పేద ప్రజలకు సీపీఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందనీ, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి ఖలేక్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి సీఎంతో పాటు 40 దేశాల నుంచి కమ్యూనిస్టుల ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు. సీపీఐ కార్యకర్తలు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ గౌడ్, దినకర్ రాజు ,ఎర్రదాస్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ గ్రామం లో పులి సంచారం

- చుట్టూ ఇరువైపుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారుల హెచ్చరిక
- వ్యవసాయ పొలాల వద్దకు ఒంటరిగా వెళ్లొద్దు

**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్పూర్ మండలంలోని తిగుల్ గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు కనిపించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం కొంతమంది రైతులు ఉదయం తమ పోలాల వద్దకు రైతులు వెళ్లుచుండగా గ్రామ శివారులోని పెద్ద గుండు ప్రాంతంలో పులి పాదాల అడుగులు కనిపించడంతో రైతులు గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామంలోని ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చి పులి తిరిగిన అడుగులను చూసి భయాందోళన గురయ్యారు. గ్రామస్తులు అందించిన సమాచారంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మల్లేశంతో పాటు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పులి అడుగులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఫారెస్ట్ అటవీశాఖ అధికారి పద్మజారాణి సంఘటన స్థలానికి చేరుకొని పాదముద్రలను పరిశీలించారు. అలాగే అంతాయిగూడ గ్రామములో కూడా పాదముద్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పాదముద్రలు పరిశీలించి పులి లేదా చిరుతపులా అనేది నిర్ధారిస్తామని చెప్పారు. ఇటీవల జిల్లాలోని రాయపోల్, దౌల్తాబాద్ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్న విషయం తెలిసినదే . అలాగే ఇటీవల కుకూనూరుపల్లి, తోగుట







మండలాలలో కూడా పులి సంచరించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ దిశగా మేము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే జగదేవపూర్ మండలంలో కూడా పాదముద్రలను చూస్తుంటే ఇక్కడ కూడా పులి సంచరిస్తుందని తెలుస్తుందని చెప్పారు. ఏదేమైనాప్పటికీ రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని సూచించారు. పశువులను కూడా వ్యవసాయ పొలాల్లో కట్టెయ్యకుండా పశువుల కొట్టంలో కట్టేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలను ఒంటరిగా వదలకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతులు సాగుచేసిన పంటల రక్షణ కోసం విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే వెంటనే తీసివేయాలని సూచించారు. గ్రామాల్లో పశువులపై దాడులు జరిగినట్లయితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఆయా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో దండోరా వేయించాలని కోరారు. పులి సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే ఆయ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పట్టుకోవడానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ శాఖ అధికారులు వినాయక్, షేకావత్, అర్జున్, స్వామి ఆయా గ్రామాల సర్పంచులు పరమేశ్వర్, రజిత మల్లేశం, రజిత పరుశురామ్, మాజీ సర్పంచ్ లు సుధాకర్ రెడ్డి, భానుప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ణ నినాదం

- రక్షణాత్మకంగా డ్రైవ్ చేయడానికి
- అర్ధమని అదనపు కలెక్టర్ నగేష్


ప్రమాదాల నివారనే లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాల దిశగా ముందుకు పోతుంది





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో,అరైవ్ అలైవ్కార్యక్రమం రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు ఎస్పీ మహేందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, రూరల్ సీ.ఐ జార్జ్‌తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. కలెక్టరేట్ కార్యాలయ. అధికారులు ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్ణ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణపై కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు ఉద్యోగులు పాటిస్తూ మరొకరికి ప్రచారం చేస్తూ స్ఫూర్తిగా నిలవాలన్నారు మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి వి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ అరైవ్ - అలైవ్.కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్- శంకర్ పల్లి రోడ్డుపై మూడు చోట్ల ప్రమాదాలపై అవగాహన కల్పించిన మోకిల పోలీసులు




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండలం మోకిల స్టేషన్ సీఐ వీరబాబు, ఎస్సై కోటేశ్వరరావు, సిబ్బంది శుక్రవారం హైదరాబాద్- శంకర్ పల్లి రోడ్డుపై మూడు చోట్ల ప్రధాన రహదారుల వద్ద వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైకులు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. ఆటో డ్రైవర్లు, నాలుగు చక్రాల వాహనదారులు అతివేగంతో వాహనాలు నడపకూడదని సూచించారు. కారు నడిపేవారు, డ్రైవర్ సీటు పక్కన కూర్చునేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ లు పెట్టుకోవాలని చెప్పారు. బంగారు మైసమ్మ యూటర్న్ వద్ద,



ఇంద్రా రెడ్డి నగర్ చౌరస్తా వద్ద పోలీసులు అవగాహన కార్యక్రమం చేపట్టారు

# అరైవ్ అలైవ్ణ ప్రచారంలో భాగంగా కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

**- మున్సిపల్ ఉద్యోగులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించిన పేట్ బషీరాబాద్ పోలీస్ శాఖ**






**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో చేపట్టిన 'అరైవ్ అలైవ్ణ అవగాహన ప్రచారంలో భాగంగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మేడ్చల్ ప్రాంతీయ రవాణా అధికారుల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులకు రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తల రక్షణ కవచం ధరించాల్సిన అవసరం, నాలుగు చక్రాల వాహనాలలో భద్రతా బెల్టు వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, అతివేగం వల్ల సంభవించే ప్రాణనష్టాలు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ ట్రాఫిక్ సహాయ పోలీసు కమిషనర్ కె. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నియమాలను పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. విజయ వర్ధన్, సహాయ మోటారు వాహన పరిశీలకుడు కిరణ్, ఉప పరిశీలకుడు ధర్మేశ్ పాల్గొని రహదారి భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడారు. మున్సిపల్ ఉద్యోగులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై బాధ్యత యుతమైన దృక్పథం పెంపొందుతుందని, భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు ఇది దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# 5వ అంతస్తు నుంచి పడి మూడేళ్ల చిన్నారి మృతి

**- ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అన్షిక కన్నుమూత**

**-కూలి పనుల నిమిత్తం నగరానికి వచ్చిన బంజారా కుటుంబంలో విషాదం**



**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** నగరంలోని వారాహి కన్స్ట్రక్షన్ పేస్--2, దండమూడి ఎంక్లేవ్‌లో జరిగిన హృదయ విదారక ఘటన ఒక బంజారా కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. కూలి పనుల కోసం నగరానికి వచ్చిన దంపతుల మూడేళ్ల కూతురు ప్రమాదవశాత్తు 5వ అంతస్తు నుంచి కింద పడి మృతి చెందింది. వివరాల్లోకి వెళితేతేదీ 12.01.2025 నాడు వారాహి కన్స్ట్రక్షన్ పేస్--2 దండమూడి ఎంక్లేవ్‌లోని 5వ అంతస్తులో నివాసం ఉంటున్న దోమన్ బంజారా, ఆశ బాయ్ బంజారా దంపతుల రెండవ కూతురు అన్షిక (వయస్సు : 3 సంవత్సరాలు) తల్లిదండ్రులు కూలి పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు బాల్కనీ నుంచి కింద పడింది. తీవ్ర గాయాలపాలైన చిన్నారిని వెంటనే ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ తేదీ 15.01.2026 రాత్రి సుమారు 9 గంటల సమయంలో వైద్యులు ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. అన్షిక తల్లిదండ్రులు చండీగఢ్ రాష్ట్రం, ముంగెలి మండలం, బోధిపురా గ్రామానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. బ్రతుకుతెరువు కోసం గత నాలుగు నెలల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భవనంలో భద్రతా చర్యలు, చిన్నారిపై పర్యవేక్షణ అంశాలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. చిన్నారి అకాల మృతి స్థానికులతో పాటు కార్మిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. కూలి పనులు చేసే కుటుంబాల భద్రత, పిల్లల సంరక్షణపై మరింత అవగాహన అవసరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నర్సారెడ్డి భూపతి రెడ్డి ఫోటోతో ప్రత్యేక పతంగులను తయారు చేయించిన 132 డివిజన్ దుర్గాప్రసాద్.

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిల్లలు పెద్దలు ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకునే కైట్ ఫెస్టివల్ లో భాగంగా తన అభిమాన నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఫోటోలతో ప్రత్యేకంగా పతంగులు తయారు చేయించి బహుకరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 132 డివిజన్ కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్ మరియు కృష్ణ. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో, రైతులు మొదటి పంట ఇంటికి తీసుకొచ్చుకొని జరుపుకునే సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతి అని రైతు సంతోషమే రాష్ట్రానికి సుభిక్షమని రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని దీనిలో భాగంగా సన్న వడ్లకి 500 రూపాయల



బోనస్ ఇస్తుందని. దేశంలోనే ఎన్నడూ లేని విధంగా రెండు



లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేసి రైతంగానికి భరోసా గా ఈ ప్రభుత్వం నిలిచిందని గుర్తు చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రాణ రక్షణ అవగాహన కార్యక్రమం

**గాజులరామారం మున్సిపల్ కార్యాలయంలో జీహెచ్ఎంసి ఉద్యోగులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించిన అధికారులు**







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాణాలతో బయలుదేరి సురక్షితంగా చేరుకునే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాజులరామారం మున్సిపల్ కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. రహదారి ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో గాజులరామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ జోన్ అదనపు పోలీస్ అధికారి పురుషోత్తం, జీడిమెట్ల పోలీస్ ఇన్స్పె క్టర్ గడ్డం మల్లేష్, పోలీస్ ఉపాధికారి ధనుంజయ్, జీడిమెట్ల రవాణా విభాగ ఉపాధికారి సందీప్ పాల్గొని జీహెచ్ఎంసి ఉద్యోగులకు రహదారి భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పిం చారు. ప్రభుత్వం ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం పది రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించగా, అందులో రెండో రోజును ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు కేటాయించారు. ఈ క్రమంలో గాజులరామారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహి ంచిన ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమేనని పేర్కొన్నారు. వాహనాలు నడుపుతున్నప్పుడు రక్షణ సాధనాలు తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వేగ నియంత్రణ పాటించడంతో పాటు రవాణా నియమాలను కచ్చితంగా అనుసరించాలని సూచిం చారు. ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా బాధ్యతగా వ్యవహరిస్తే సమాజమంతా వారిని అనుసరిస్తుందని తెలిపారు. జీహెచ్ఎంసి ఉద్యోగులు విధుల నిర్వహణలోనే కాకుండా వ్యక్తిగత జీవితాల్లో కూడా రహదారి నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి చినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

# రాజకీయం పేరుతో జూదం రాజ్యమేలింది కాంగ్రెస్ నేతల అండతోనే కోడిపందాలు





**మక్తల్, జనవరి 16;** రాజకీయం పేరుతో జూదం రాజ్యమేలడం, కాంగ్రెస్ నేతలు నిషేధిత కోడిపందాలు నిర్వహించిన సంఘటన మక్తల్ మండలం భూత్పూర్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. సంక్రాంతి పండగ సందర్భంగా మూడు రోజులపాటు మక్తల్ మండలం భూత్పూర్ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు నిషేధిత కోడిపందాలను భారీ స్థాయిలో పోటీలు నిర్వహించి, పెద్ద ఎత్తున బెట్టింగులకు పాల్పడ్డారని ఆరోపణలు వినిపించాయి. ప్రజలకు చట్టాలు పాటించాలని ఉపన్యాసాలు ఇచ్చే నేతలే, తెర వెనుక నిషేధిత జూదానికి అండగా నిలవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోందని మండల ప్రజలు వాపోతున్నారు. రాష్ట్రంలో నిషేధం లో ఉన్నటువంటి కోడిపందాల జూదాన్ని, రాజకీయ అండతో పాటు భారీగా నగదు లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు భారీగా వచ్చాయి. మక్తల్ మండలం భూత్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తమ పార్టీకి చెందిన బడా నాయకుని అండదండలతో పోలీసుల కనుసైగల్లో, గ్రామానికి సమీపంలో భారీ ఎత్తున కోడిపందాలు నిర్వహించారని సమాచారం. కోడిపందాలు ఎవరైనా పెడితే అట్టివారిని చట్టపరంగా శిక్షిస్తామని, గత మూడు రోజుల కిందటే మక్తల్ పోలీసులు చెప్పినా, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోడిపందాలు ఆడుకునేందుకు ఉసిగొల్పారా? అని జనం చర్చించుకుంటున్నారు. మక్తల్‌కు సమీపంలోని భూత్పూర్ గ్రామంలో ఇంత భారీ ఎత్తున కోడిపందాలు జరుగుతుంటే పోలీసులు అటువైపు కన్నెత్తి చూడకపోవడాన్ని ప్రజలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ కోడిపందాలకు రూ. వేల నుంచి లక్షల రూపాయల వరకు పందాలు సాగినట్టు అంచనా. కోడిపందాల కార్యక్రమాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులే నిర్వాహకులుగా వివరించడంతో పోలీస్ శాఖకు ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోలేదు అన్న ఆరోపణలు ఉన్నాయి. నిషేధిత కోడిపందాలు ఆడిపిస్తున్న వారిపై పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల, తమ వెనుక బడా నేత ఉన్నాడనే ఉద్దేశంతో నాయకులు భారీ స్థాయిలో కోడిపందాలను నిర్వహించి భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా,యువజన సర్వీసులు, మత్స్య అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఇలాకాలో నిషేధిత కోడిపందాలు ఇంత భారీ ఎత్తున జరగడం చూస్తుంటే, వీరికి నిషేధిత పందాలను రూపుమాపడంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పాటు, ప్రజా పాలనలో ఎవరు ఏమైనా చేయొచ్చు అని సంకేతాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సృష్టిస్తున్నారని ఆరోపణలు ప్రజలనుండి భారీగానే వినిపిస్తున్నాయి. ఇట్టి సంఘటనపై మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డిని వివరణ కోరగా, పండగ సమయంలో సెలవులో ఉన్నాను కాబట్టి ఎలాంటి సమాచారం తనకు అందలేదని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# మేడారం జాతరకు అధికారికంగా సెలవులు ప్రకటించాలి



**హనుమకొండ చౌరస్తా, జనవరి 16:** మేడారం జాతరకు విశేషంగా జనాదారణ ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా 3 రోజులు అధికారికంగా సెలవులు ప్రకటించాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమమకొండలోని యూనియన్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు పున్నంచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆసియాలోనే పెద్దదైన గిరిజన జాతరగా పేరొందిన మేడారానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. కాబట్టి.. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హెూదా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలో మూడురోజులు అధికారిక సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని పులి దేవేందర్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావులకార్ వెంకటేష్, రాష్ట్ర నాయకులు దావు రమేష్, జిల్లా అధ్యక్షుడు పున్నంచదర్ సురేష్ పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ దొంగల హల్‌చల్ చెంగిచెర్లలో భారీ చోరీలు



**హైదరాబాద్, జనవరి 16:** నగర శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగల ముఠా హల్‌చల్ చేసింది. సంక్రాంతి పండుగ సమయంలో చెంగిచెర్ల కాలనీలో గుర్తు తెలియని దొంగల ముఠా పలు ఇళ్లలోకి చొరబడి భారీ చోరీలకు పాల్పడింది. తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో దొంగల ముఠా చేతిలో కత్తులు, ఇతర ఆయుధాలతో చెంగిచెర్ల కాలనీలో సంచరించింది. ముందుగానే రెక్కీ చేసుకుని, కారులో వచ్చిన ఈ ముఠా దాదాపు 12 ఇళ్లలోకి చొరబడి నగదు, బంగారం, వెండి ఆభరణాలు, విలువైన వస్తువులను దోచుకుంది.వరుసగా ఇళ్లల్లో చోరీకి తెగబడ్డ దుండగులు ఆపై అక్కడి నుంచి పరారయ్యారు. తమ ఇళ్లలో దొంగతనం జరిగినట్లు గుర్తించిన బాధితులు వెంటనే మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో కలిసి ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. చోరీ జరిగిన ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాల ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.పండుగ సమయంలో చాలా మంది స్వస్థలాలకు వెళ్లిపోవడంతో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని అదునుగా భావించి దొంగలు ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. కాగా.. సంక్రాంతి సమయంలో స్వగ్రామలకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని, పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, సీసీటీవీలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచనలు చేశారు. త్వరలోనే దొంగల ముఠాను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## నడిగడ్డలో వసూల్ రాజా తిరుగుతున్నాడు



**హైదరాబాద్ :** నడిగడ్డ ప్రాంతంలో వసూల్ రాజాలు తిరుగుతున్నారని ఎమ్మెల్యే విజయుడు విమర్శించారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ ఇసుక దందాను కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. దీనికి అడ్డువచ్చిన మండల అధికారులను వెంటవెంటనే బదిలీ చేయిస్తున్నాడని అన్నారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే విజయుడు మీడియాతో మాట్లాడుతూ.. సంపత్ కుమార్ వసూల్ రాజా అవతారం ఎత్తాడని అన్నారు. ఈ వసూల్ రాజా భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు.సంపత్‌కు సుంకాలు కడితేనే నడిగడ్డలో పనులు జరుగుతున్నాయినడిగడ్డ ప్రజలను సంపత్ కుమార్ పచ్చి మోసం చేస్తున్నాడని బీఆర్ఎస్ నేత కిశోర్ విమర్శించారు. నడిగడ్డలో సంపత్ కుమార్ రెండు సార్లు ఓడిపోయాడని తెలిపారు. నడిగడ్డ సంపత్ ఇలాకా కాదని.. అయినా సంపత్‌కు సుంకాలు కడితేనే ఇక్కడ పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాపాలన అంటూ సంపత్ చేస్తున్న దందాలు అన్నీఇన్నీ కావని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు కూడా సంపత్ కుమార్ చేతిలోనే ఉన్నాయని ఆరోపించారు. సంపత్ కుమార్ చేయి తడిపితేనే నడిగడ్డలో పనులు జరుగుతాయని అన్నారు. ఆలంపూర్‌లో ప్రజలను పీడించే పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఆలంపూర్‌లో సంపత్ కుమార్ అనుచరుల అరాచకాలకు అడ్డుకట్ట వేయలేరా అని మండిపడ్డారు. సంపత్ కుమార్ మీద ప్రతీది ఎవిడెన్స్‌తోనే మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు. సంపత్ కుమార్ మాట్లాడితే నిప్పు అంటాడని.. ఇప్పుడు ఎవరు నిప్పు అని ప్రశ్నించారు. సంపత్ నిప్పా.. పప్పా? అని సెటైర్ వేశారు. సంపత్ కుమార్ అక్రమాలను ఎక్కడికక్కడ ఎండగడతామని తెలిపారు.

## సంక్రాంతి రిటర్న్ జర్నీకి పోలీసుల ప్రత్యేక చర్యలు



**నల్లగొండ, జనవరి 16:** సంక్రాంతి రిటర్న్ జర్నీకి నల్లగొండ జిల్లా పోలీసులు ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు. హైదరాబాద్ వెళ్లే వాహనాల రద్దీని నివారించేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ కంట్రోల్‌లో భాగంగా వాహనాలను దారి మళ్లించాలని డిసైడ్ అయ్యారు. 65వ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిట్యాల, పెద్దకాపర్తిలో బ్లాక్ స్పాట్స్ వద్ద నిర్మాణ పనులతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉందని.. ఈ కారణంగా ఆయా రూట్లలో వాహనాలను దారి మళ్లించనున్నట్లు పోలీసులు ప్రకటించారు. సొంతూళ్ల నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకునే ప్రయాణికులు సురక్షితంగా, సాఫీగా ప్రయాణించాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.కాగా.. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రజలు తమ తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారు. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ పెరిగింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి టోల్ ప్లాజా వంటి చోట్ల భారీ రద్దీ నెలకొంది. కేవలం 5 రోజుల్లోనే 3 లక్షలకు పైగా వాహనాలు హైవే మీదుగా ప్రయాణించాయి. అందులో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు సుమారు 2.04 లక్షల వాహనాలు ప్రయాణించాయి. ఒక్క రోజే (శనివారం) 71 వేలకు పైగా వాహనాలు దాటాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరినప్పటికీ.. ఫాస్టాగ్ స్కానింగ్ వేగవంతం చేయడం, అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సాఫీగా సాగింది.

## రోడ్డు భద్రత పట్ల ఉద్యోగులు పౌరులను ప్రభావితం చేయాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 16 :** రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యతను ఉద్యోగులు తీసుకోవాలని సూర్యాపేట డీఎస్పీ వి.ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం సూర్యాపేటఅబశ్రీశ్రీ పట్టణంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత, అరైవ్ ఎలైవ్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. రోడ్డు భద్రత పట్ల సామాన్య ప్రజలను, యువతను ప్రభుత్వ ఉద్యోగులు ప్రభావితం చేయాలని కోరారు, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు.ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ ధరించాలని, హై స్పీడ్ తో వాహనాలు నడపరాదని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకమన్నారు. మైనఅబశ్రీశ్రీర్లఅబశ్రీశ్రీకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దఅబశ్రీశ్రీన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమంలా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో ఉద్యోగులు, పౌరులు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయఅబశ్రీశ్రీన కోరారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పట్ల నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాద రహితంగా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎంఈఓ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ లక్ష్మణ్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, టౌన్ ఎస్ఐలు మహేంద్రనాథ్, శివ తేజ, ఐలయ్య, ఏఎంవిఐ విక్రమ్, ఏ ఎం వి ఐ సంపత్ పాల్గొన్నారు.

# సంపత్ అక్రమాలపై విచారణ జరిపే దమ్ముందా



**హైదరాబాద్ :** ఏఐసీసీ నేత సంపత్ కుమార్ ప్రెస్‌మీట్లు పెట్టి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శిం చారు. సంపత్ కుమార్ చేసింది మొత్తం మట్టి దందాలే అని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో క్రిశాంక్ మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ భ్రమర కాంట్రాక్టర్లును బెదిరించి రూ.8 కోట్లు డిమాండ్ చేశారని తెలిపారు. దీనిపై శ్రీ భ్రమర కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేశారని.. దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.మారణాయుధాలతో తమను బెదిరించారని శ్రీభ్రమర కాంట్రాక్టర్లు ఫిర్యాదులో పేర్కొన్నారని మన్నె క్రిశాంక్ తెలిపారు. కాంట్రాక్టులు రావాలంటే రూ.8కోట్లు ఇచ్చుకోవాలని బెదిరించారని తమ ఫిర్యాదులో వివరించారని పేర్కొన్నారు. సంపత్ అక్రమాలపై వెంటనే సిట్ విచారణ ప్రకటించాలని రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు. ఎన్నికల అఫిడవిట్‌లో సంపత్ కుమార్ అన్నీ తప్పులే సమర్పించారని తెలిపారు. భూముల వివరాలపై తప్పుడు అఫిడవిట్ సమర్పిం చారని పేర్కొన్నారు. అసైన్డ్ భూములను సంపత్ కుమార్ తన సతీమణిపై రిజిస్ట్రేషన్ చేయించాడని తెలిపారు. సంపత్ కుమార్ అబ్బాయి అక్రమ కంపెనీ గ్లోబెన్ ఇండస్ట్రీస్‌కి డైరెక్టర్గా ఉన్నాడని అన్నారు. అక్రమ కంపెనీలతో కాంట్రాక్టులు దక్కించుకుం టున్నారని ఆరోపించారు. గ్లోబెన్ ఇండస్ట్రీస్‌కే అన్ని కాంట్రాక్టులు ఎందుకు వెళ్తున్నాయని ప్రశ్నించారు.మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా అక్రమాలకే పాల్పడుతున్నారని క్రిశాంక్ తెలిపారు. వంద పడకల ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా జీతాలు ఇవ్వడం లేదని విమర్శించారు. మీడియా చానళ్లపై వేసిన సిట్‌లో సజ్జనార్‌ను పెడతారా? ఇంకో అధికారిని పెడతా రా అని ప్రశ్నించారు. ఆ సిట్‌కు సంపత్ కుమార్ బెదిరింపు ఆడియో టేప్‌లను అందజేస్తామని తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగాల వివరాలను వెబ్‌సైట్లలో ఎందుకు పెట్టడం లేదని క్రిశాంక్ ప్రశ్నించారు. సంపత్ కుమార్ ఓకే అంటేనే కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తున్నారని అన్నారు. ఉద్యోగాల లిస్ట్ ఎందుకు సంపత్ కుమార్ దగ్గరకు వెళ్తుందని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ యువత సంపత్ కుమార్ అక్రమాలపై ఆలోచించాలని సూచించారు. సంపత్ కుమార్ క్విడ్ ప్రోకోలపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇసుక, మట్టి దం దాలపై విచారణ జరగాలన్నారు. సంపత్ కుమార్‌పై విచారణ జరిపించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని అడిగారు. సం పత్ విచారణకు రేవంత్ రెడ్డి రెడీనా అని సవాలు విసిరారు.

# ఘనంగా ముగిసిన కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్- 3 రోజుల్లో 3 లక్షల మంది సందర్శన



**హైదరాబాద్ :** పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు నగరవాసులను ఆహ్లాదపరిచిన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ గురువారం ఘనంగా ముగిసింది. 'సెలబ్రేట్ ది స్కై' థీమ్‌తో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవానికి లక్షలాది మంది సందర్శకులు తరలివచ్చారు. దేశ విదేశాల నుంచి వచ్చిన కైట్ ఫ్లయర్స్, వేల రకాల స్వీట్లు, హ్యాండ్‌లూమ్, హ్యాండ్‌క్రాఫ్ట్ స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో పరేడ్ గ్రౌండ్స్ కళకళలాడింది.మూడు రోజుల్లో 3 లక్షల మంది సందర్శకులు : హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ చివరి రోజున (గురువారం) సందర్శకులతో కిటకిటలాడింది. గడిచిన మూడు రోజుల్లో 3 లక్షల మందికి పైగా ఫెస్టివల్‌ను సందర్శించినట్లు అధికారులు అంచనా వేశారు. 19 దేశాల నుంచి వచ్చిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, 15 రాష్ట్రాల నుంచి వచ్చిన 55 మంది కైట్ ఫ్లయర్స్ తమ ప్రత్యేక ఆకృతుల కైట్లతో ఆకాశాన్ని రంగుల మయం చేశారు. డ్రాగన్, ఈగిల్, షార్క్, క్రొకోడైల్, పూల ఆకృతుల్లోని భారీ కైట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.60 స్టాళ్లలో 1,200 రకాల సంప్రదాయ స్వీట్లు : మరోవైపు 60 స్టాళ్లలో ఏర్పాటు చేసిన 1,200 రకాల సంప్రదాయ స్వీట్లు రుచుల పండుగగా మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, బెంగాల్, మహారాష్ట్రతో పాటు విదేశీ స్వీట్లు కూడా అందుబాటులో ఉండటంతో ఫుడ్ స్టాళ్ల వద్ద ఎప్పుడూ రద్దీ కనిపించింది. అలాగే 120 హ్యాండ్‌లూమ్, హ్యాండ్ క్రాఫ్ట్ స్టాళ్లలో స్థానిక కళాకారుల ఉత్పత్తులు, వస్త్రాలు, హస్తకళా వస్తువులు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాల్లో జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు ఉత్సవానికి మరింత వైభవాన్ని తెచ్చి పెట్టాయి. విజయవంతంగా ముగిసిన హైదరాబాద్ కైట్ ఫెస్టివల్ : చివరి రోజు భారీ జన సందోహం ఏర్పడటంతో పోలీసులు భద్రతా ఏర్పాట్లు ముమ్మరం చేసి, ట్రాఫిక్‌ను నియంత్రించారు. సంక్రాంతి అంటే ఒకప్పుడు ఏపీలో బాగా జరుపుతారని అనుకునే వారమని, కానీ ఇప్పుడు హైదరబాద్ సంక్రాంతి సంబురాలకు కేరాఫ్?గా మారిందని ప్రజలు అంటున్నారు. మరీ ముఖ్యంగా పిల్లలు భిన్న పతంగులు ఒకేచోట ఉండటంతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు ఎంతో సంబురంగా జరిగిన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ గురువారంతో విజయవంతంగా ముగిసింది. కైట్లు, స్వీట్లు, కళలు, సంస్కృతి అన్నింటి సమ్మేళనంగా సాగిన ఈ వేడుక నగరవాసులను ఎంతగానో ఆకట్టుకుంది.శిల్పారామంలో సంక్రాంతి వేడుకలు : హైదరాబాద్ మదాపూర్ శిల్పారామంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో నగర ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చుట్టూ పచ్చని చెట్లు, ఎడ్లబండ్లు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, తుపాకిరాముడి మాటలు భాగ్యనగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామీణ వాతావరణం కళ్లకు కట్టినట్లు ఏర్పాటు చేసిన వారాంతపు సంత, మన పండుగల ప్రత్యేకతలు తెలియజేసే శిల్పాలు చూసి పిల్లలు ముగ్ధులయ్యారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డిపై స్పీకర్ నిర్ణయం అప్రజాస్వామికం



**నిజామాబాద్ :** చట్టసభల రాజ్యాంగ హక్కులను రక్షించాల్సిన అసెంబ్లీ స్పీకర్ భక్షకుడుగా మారడం శోచనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు , మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజి రెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. స్పీకర్ జడ్జిమెంట్ రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పునివ్వడం రాష్ట్ర చట్టసభల గౌరవాన్ని దిగజార్చిందని అన్నారు. నిజామా బాద్ జిల్లా రాజకీయాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ ఫిరాయింపు చేసినప్పటికీ, అనర్హత వేటు వేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా మారిందని అభిప్రాయ పడ్డారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం స్పష్టంగా ఉన్నా, దాన్ని అమలు చేయడంలో స్పీకర్ నిర్లక్ష్యం, ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అవలంబిస్తున్న ఈ అనైతిక రాజకీయ విధానం ప్రజలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని దుయ్యబట్టారు.బిఆర్ఎస్ బీ ఫామ్ కింద గెలిచి, మంత్రిగా ఉన్నత పదవులు అనుభవించి, కాంగ్రెస్ పార్టీ లోకి ఫిరాయించిన పోచారం తాను బీఆర్ఎస్ కొనసాగుతున్నారని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నిజంగా బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు తన చిత్తశుద్ధిని చాటాలని డిమాండ్ చేశార. జీవిత చరమాంకంలో ఉన్న విలువ తీసుకో వద్దని పోచారానికి హితవు పలికారు.బీసీ లకు కాంగ్రెస్ మరోసా రి ద్రోహంమున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల కేటాయిం చకుండా ముందుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీ లను మరోసారి వంచించిందని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడం మరో ప్రజావ్యతిరేక నిర్ణయంగా మారిందని ఆరోపించారు. బీసీ వర్గాల హక్కులను కాలరాసేలా తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు.బీసీ వర్గాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో, వారి ర్యన్ని తగ్గించే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారతాయని, కాంగ్రెస్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానానికి బీసీలు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు

# కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదు



**రాజన్న సిరిసిల్ల, జనవరి16 :** కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క( ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోం దని వ్యాఖ్యానించారామె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు మంత్రి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్ఎస్ హయా ంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయ లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.నిధులు కేటాయించాం.మేడారం సమ్మక్క – సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావిం చారు మంత్రి. సమ్మక్క – సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించు కుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేముల వాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం. వేములవాడకు భారీగా భక్తులు తరలివ చ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామి వారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క – సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నిర్మించిన నీటి ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభం



**ఆదిలాబాద్ :** నిధులు, నీళ్లు, నియమకాల లక్ష్యంతో ఏర్పడ్డ బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అనేక నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించి రాష్ట్రాన్ని సస్యశామలం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టును అనతికాలంలోనే నిర్మించి కోటి ఎకరాలకు సాగు నీరందించి రైతన్న మొహంలో చిరునవ్వును నింపింది.ఇందులో భాగంగానే ఆయా జిల్లాలో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టుల పనులు చేపట్టి దాదాపు 75శాతం వరకు నాడు కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేసింది. మరికొన్ని చోట్ల 90 శాతం పనులు పూర్తికాగా మరో పదిశాతం ఎన్నికల కారణంగా వాయిదా పడ్డాయి.రెండేళ్ల తరువాత అయినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 0.98 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన చనాక కొరాట బరాజ్ ను , 1.58 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన సదర్‌మాట్ బరాజ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించి జాతికి అంకితం చేశారు.చనాక బరాజ్ బీఆర్ఎస్ హయాంలోనే 95 శాతం పనులు పూర్తయ్యి, సెప్టెంబర్ 2023లో ట్రయల్ రన్ అయ్యింది. దీనిలో భాగమైన లిఫ్ట్ ఇరిగేషన్ కాంపోనెంట్‌తో కలిపి, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లోని 89 గ్రామాలకు చెందిన సుమారు 51,000 ఎకరాలకు సాగునీరు అందించేం దుకు 2016లో మహారాష్ట్ర ప్రభుత్వంతో అంతర్రాష్ట్ర ఒప్పందం కుదుర్చుకుని ప్రాజెక్ట్‌ను మొదలు పెట్టారు.నిర్మల్, జగిత్యాల జిల్లాల్లోని 18,000 ఎకరాల ఆయకట్టుకు నీరందించే సదర్‌మాట్ బరాజ్ కేసీఆర్ హయాంలోనే 90శాతం ప్రాజెక్టు పూర్తయ్యాయి. కేసీఆర్ చొరవ కారణంగానే నిర్మించిన ప్రాజెక్టులు నేడు ఉపయోగంలోకి రావడం పట్ల బీఆర్ఎస్ నాయకులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు హింసా రాజకీయాలు మూల్యం చెల్లించక తప్పదని వైఎస్ జగన్ హెచ్చరిక



**అమరావతి :** ఏపీలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, దళితుడు మందా సాల్మన్ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ ట్వీట్ చేశారు. రాజకీయ కక్షలతో ఇంకా ఎంతమంది ప్రాణాలను బలితీసుకుంటారని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హింసారాజకీయాలకు పాల్పడుతున్న చంద్రబాబు ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని, ఇలాంటి ఘటనలకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి దారుణ హత్యచేసి, సాల్మన్‌పైనే తప్పుడు ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచ్చిందా అంటూ మండిపడాడరు. ఈ ఘటన ముమ్మాటికీ వైయస్సార్‌సీపీని భయపెట్టడానికి, కట్టడిచేయడానికి మీరు, మీ పార్టీవారి ద్వారా, కొంతమంది పోలీసులు ద్వారా చేస్తున్న చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమేనని ఆరోపించారు.ఎమ్మెల్యే, పోలీసుల బెదిరింపులతో పిన్నెల్లి గ్రామం నుంచి వందలకొద్దీ వైయస్సార్ కార్యకర్తల కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని వెల్లడించారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా తమ జీవితాలను గడిపేలా చూడ్డం మీ బాధ్యత కాదా? అంటూ నిలదీశారు.ముఖ్యమంత్రిగా ఉండి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏది విత్తుతారో అదే రేపు పండుతుందన్నది ఎప్పుడూ మరిచిపోకూడదు. టీడీపీవారి చేతిలో హత్యకు గురైన సాల్మన్ కుటుంబానికి వైయస్సార్‌సీపీ అండగా ఉంటూ ఆదుకుంటుందని అన్నారు.

# వైభవంగా ప్రభల ఉత్సవం లక్షలాదిగా తరలిరానున్న భక్తులు



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 16:** జిల్లాలోని అంబాజీపేట మండలం జగ్గన్నతోటలో (శుక్రవారం) ప్రసిద్ధమైన ప్రభల ఉత్సవం అత్యంత వైభవంగా జరుగనుంది. ఈ ఉత్సవం కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈసారి మరింత ఘనంగా నిర్వహిస్తున్నారు. సుమారు 450 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంప్రదాయ ఉత్సవంలో ఏకాదశ రుద్రుల ప్రభలు 11 గ్రామాల నుంచి ఊరేగింపుగా జగ్గన్నతోటకు తరలిరానున్నాయి.ముఖ్యంగా గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం నుంచి కౌశిక నదిని దాటుకుంటూ గ్రామస్తులు ప్రభలను తీసుకురావడం ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవాలి. వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, ఇరుసుమండ, వక్కలంక వంటి గ్రామాల నుంచి కూడా ప్రభలు ఊరేగింపుగా రానున్నాయి. లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వం, స్థానిక అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ప్రభల ఉత్సవానికి ఈ ఏడాది సుమారు 5 లక్షల మంది భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జగ్గన్నతోటకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. అలాగే ప్రభల ఉత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బందిని కూడా ఉంచారు. ప్రభుత్వం ఇచ్చిన రాష్ట్ర పండుగ హోదాతో జగ్గన్నపేట ప్రభల ఉత్సవం ఇకపై ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

# సంక్రాంతి సంబరాలు గిరిజన యువకులతో వాలీబాల్ ఆడిన హోంమంత్రి



**అనకాపల్లి, జనవరి 16:** కోటవురట్ల మండలం గొట్టివాడ శివారులో ఉన్న మారుమూల గిరిజన గ్రామం అణుకులో హోం మంత్రి వంగలపూడి అనితశుక్రవారం పర్యటించారు. ఈ సంద ర్భంగా అక్కడి గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి.. గిరిజనులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండగ సందర్భ ంగా గిరిపుత్రులతో ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామస్థులు మంత్రి అనితను 'అనితమ్మ.. మా గుండె' అంటూ కొనియా డారు. 'అనితమ్మ రావడం మాకు పెద్ద పండుగ' అని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయినట్లు గిరిజనులు గుర్తుచేశారు. ఇప్పుడు రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రి అనితకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పేరుపేరునా పలకరిస్తూ..గ్రామంలోని పరిదేశమ్మ తల్లి ఆలయాన్ని మంత్రి అనిత దర్శించుకున్నారు. గిరిజనులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి ప్రజలను పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగారు. చిన్నారులతో ఆడుకుని.. వారికి పుస్తకాలు, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించి, తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు అనిత. మంత్రి కుమారుడు నిఖిల్.. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. మంత్రి అనిత, కుమారుడు నిఖిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆ గ్రామ యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం.. చిన్నారుల డ్యాన్స్‌ను అభినం దించారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి అణుకు ప్రజలు బహూకరించారు. సంతోషంగా ఉండా లి: హోంమంత్రిగ్రామస్థులతో మాట్లాడిన మంత్రి అనిత మాట్లాడుతూ.. 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వ జన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను. రూ. 2.50 కోట్లతో రోడ్డు మంజూరైంది. సంబంధిత ఆర్డర్ కాపీతోనే వచ్చాను. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి' అని హోంమంత్రి చెప్పారు. అధికారులకు ఆదేశాలు..2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రేషన్ డిపో ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. త్వరలో సెల్ టవర్ స్థాపన చేస్తామని తెలిపారు. గ్రామంలో 20 మంది పిల్లలు ఇంటర్, డిగ్రీ వరకు చదివారన్న ఆమె.. ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాక ుండా.. అణుకు గ్రామంలో ఒక్కో ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారామె.

# రాజధాని రైతులతో భేటీ ఎమ్మెల్యే సుజనా చౌదరి కీలక వ్యాఖ్యలు



**అమరావతి, జనవరి 15:** కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని వారికి స్పష్టం చేశామని బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు ఒక సంఘంగా ఏర్పడి.. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని రైతులకు సూచించినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మానిటరింగ్ చేసుకోవాలని వారికి తెలిపానని పేర్కొన్నారు. గురువారం రాజధాని ప్రాంతంలోని మందడం గ్రామంలో ఎమ్మెల్యే సుజనా చౌదరితో రైతులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుజనా చౌదరి దృష్టికి రైతులు.. తమ సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా కాకుండా రైతులు తరఫున నలుగురు ప్రతినిధులను ఎంపిక చేసుకో వాలని వారికి వివరించానన్నారు. సమస్యలపై అర్జీల స్టేటస్, ట్రాకింగ్ కోసం అవసరమైతే తన తరఫున సాఫ్ట్‌వేర్ మెకానిజాన్ని అందజేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చానని పేర్కొన్నారు.
ఇక స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అందరూ సమర్థవంతమైన నాయకులేనని గుర్తు చేశారు. వారితో సమన్వయంతో ముందుకు సాగాలంటూ ఈ సందర్భంగా రైతులకు స్పష్టం చేశారు. అమరావతి రాజధాని చట్టం అవుతుందని.. దానికి సంబంధించిన సాంకేతిక అంశాలు ప్రాసెస్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిని కేంద్రం కచ్చితంగా చట్టం చేస్తుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో.. తమ సమస్యలను ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. కొందరు అధికారుల తీరు వల్ల తమ సమస్యలు జటిలమవుతున్నాయని ఆయన ఎదుట రైతులు తమ ఆవేదన వెళ్లగక్కారు. కొందరు రైతుల సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే.. అందరికీ సమ స్యలు వెళ్తుందంటూ సుజనా చౌదరి దృష్టికి రాజధాని ప్రాంతంలోని మహిళలు తీసుకు వెళ్లారు.

# సంక్రాంతి పండుగ రోజు చోరీ కేవలం ఒక్కరోజులోనే



**విశాఖపట్నం, జనవరి 16:** సంక్రాంతి పండుగ రోజున గాజు వాకలో చోరీ జరిగింది. ఈ చోరీని 24 గంటల్లోనే గాజువాక క్రైమ్ పోలీసులు ఛేదించారు. సంక్రాంతి సందర్భంగా వైజాగ్ షాపింగ్ మాల్‌లో ఏ వస్తువైనా రూ.180కే అంటూ భారీ సేల్‌ను ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో ఓ మహిళ షాపింగ్ మాల్ లోపలి కి వెళ్లే సమయంలో తన బ్యాగ్‌ను సెక్యూరిటీ వద్ద ఉంచింది. అయితే. ఓ గుర్తు తెలియని వ్యక్తి తన బ్యాగ్‌తో పాటు సెక్యూరిటీ వద్ద ఉంచిన మరో బ్యాగ్‌అనూ దొంగలించాడు. ఆ బ్యాగ్‌లో రూ.50 వేల నగదుతో పాటు 11 తులాల బంగారం ఉన్నట్టు గుర్తించిన సదరు వ్యక్తి.. దాన్ని తనతో పాటు తీసుకెళ్లిపోయాడు. తన బ్యాగ్ కనిపించకపోవడంతో వెంటనే ఆ మహిళ గాజువాక క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వైజాగ్ షాపింగ్ మాల్‌లో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఆ ఫుటేజీ ఆధారంగా నిందితుడు ఉపయోగించిన వాహనాన్ని ట్రాక్ చేశారు. ఒక్కరోజు వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేశారు పోలీసులు. దొంగలించిన బ్యాగ్‌ను శ్మశానవాటికలో దాచినట్లు విచారణలో తెలిపాడు నిందితుడు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌లో ఉన్న బంగా రు ఆభరణాలు, నగదు అలాగే ఉన్నట్లు గుర్తిం చారు.అనంతరం.. బాధితురాలికి తిరిగి బ్యాగ్ ను అప్పగించారు గాజువాక క్రైమ్ పోలీసులు. పండుగ పూట బంగారం, నగదును గుర్తుతె లియని వ్యక్తి దొంగలించడంతో బాధితురాలు తీవ్ర భయాందోళనకు గురైంది. చివరకు పోలీ సులు ఎంతో చాకచక్యంగా కేసును ఛేదించి.. బ్యాగ్‌ను తిరిగి అప్పగించడంతో బాధితురాలు హర్షం వ్యక్తం చేసింది. ఈ విధంగా సమర్థ వంతంగా కేసును ఛేదించిన గాజువాక క్రైమ్ పోలీసుల ప్రతిభకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత అభినందనలు తెలిపారు.

# కలియుగ ప్రత్యక్షదైవం తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ 18 గంటల్లో సర్వదర్శనం



**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆలయ మాఢవీధు లు భక్తుల గోవిందా నామ స్మరణతో మారుమ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల ను0చి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు.టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగు తుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 64,064 మంది తలనీలాలు సమర్పించుకోగా 30,663 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ.3.80 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# ఏపీలో మరో రూ. ౯౦ వేల కోట్ల పెట్టుబడి



**అమరావతి :** చమురు ఉత్పత్తిలో గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియా అగ్రగామిగా ఉన్న విషయం తెలిసిందే. అదే మాదిరిగా గ్రీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ మేరకు తాజాగా కీలక ప్రకటన చేశారు. హరిత ఇంధన రంగంలో కాకినాడలో త్వరలో 10 బిలియన్ల డాలర్లు (సుమారు రూ. 90.6 వేల కోట్లు) పెట్టుబడులు రాబోతున్నట్లు ప్రకటించారు. ఇక్కడ ఉత్పత్తి కాబోయే గ్రీన్ ఎనర్జీ.. జర్మనీ, సింగపూర్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుందని వెల్లడించారు. దీనిపై శు క్రవారం (జనవరి ) సాయంత్రం 6 గంటలకు కీలక ప్రకటన చేస్తామని మంత్రి పేర్కొన్నారు.కాగా, కాకినాడలో ఇప్పటికే భారతదేశంలోనే మొట్టమొదటి, ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరిశ్రమను ఏఎమ్ గ్రీన్ సంస్థ నిర్మిస్తోంది. అందుతున్న సమాచారం ప్రకారం.. ఈ కాంప్లెక్స్‌లో శనివారం (జనవరి 17) ప్రధాన పరికరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరుకానున్నట్లు సమాచారం. కాగా, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రపంచ హరిత ఇంధన వ్యాల్యూ చైన్‌లో ప్రాముఖ్యత దృష్ట్యా.. ఈ ప్రాజెక్ట్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. అయితే దీనిపై మంత్రి లోకేశ్ ఏమైనా అప్డేట్ ఇస్తారా లేక.. ఇతర పెట్టుబడులను ప్రకటిస్తారా అనేది ఆసక్తిగా మారింది.భారత్‌లో అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులలో ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్ట్ ఒకటి అని గతంలో ప్రభుత్వం ఓ ప్రకటనలో. అయితే ఈ ప్రాజెక్టు వల్ల నిర్మాణ దశలోనే సుమారు 8,000 ఉద్యోగాల వస్తాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా కార్యకలాపాలు ప్రారంభించాక.. పునరుత్పాదక ఇంధనం, లాజిస్టిక్స్, స్టోరేజ్, పోర్ట్ సేవలు వంటి అనుబంధ పరిశ్రమల్లో.. పెద్ద ఎత్తున, హై స్కిల్ ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు.ఏఎం గ్రీన్ కంపెనీ.. నెదర్లాండ్స్‌కు చెందిన ఏఎంజీ మెటల్ భాగస్వామ్యంతో మొదటి దశలో రూ. 10,050 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ అల్యూమినియం తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయనుంది. ఈ కాంప్లెక్స్ సంవత్సరానికి 1.5 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. దీని మొదటి దశ మార్చి 2027 నాటికి ప్రారంభం అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రాజెక్ట్ చివరి దశ 2030 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. కాగా, గ్రీన్ అమ్మోనియా అంటే పర్యావరణానికి హాని చేయని పద్ధతుల్లో తయారుచేసే అమ్మోనియా.

# డివైడర్‌ను ఢీకొన్న కారు టీడీపీ నేత మృతి




**ప్రకాశం, జనవరి 16:** జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత మృతిచెందారు. మేదరమెట్ల వద్ద ఓ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నెల్లూరు టీడీపీ నాయకుడు, 42ఒ43 క్లస్టర్ ఇంఛార్జ్ జాకీర్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని జాకీర్‌ను చికిత్స నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ జాకీర్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే మంత్రి పొంగూరు నారాయణ ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును, వైద్యులు అందించిన చికిత్సను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాకీర్ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. జాకీర్ మృతి పట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీడీపీ నేత భౌతికకాయాన్ని మంత్రి నారాయణ సందర్శించి నివాళు లర్పించారు. జాకీర్ మృతిపై టీడీపీ నేతలు, కార్యకర్తలు సంతాపం తెలియజేశారు. కాగా.. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# ఏపీ, తెలంగాణ జల వివాదాలపై కమిటీ ఈ నెల 30వ తేదీన తొలి భేటీ



**అమరావతి :** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం తేదీ ఖరారైంది. ఈ నెల 30వ తేదీన ఢిల్లీలోని సేవా భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రాజెక్టు అప్రైజల్ ఆర్గనైజేషన్ (పీఏవో), సీడబ్ల్యూసీ సమావేశ నోటీసును జారీ చేసింది. పోలవరం నల్లమలసాగర్ ప్రాజెక్టు సహా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల నిర్వహణకు సంబంధించిన ప్రధాన సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు , కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించనున్నారు. అవసరమైతే నిపుణులు, సీనియర్ ఇంజినీర్లను కమిటీకి సహాయకులుగా నియమించడం, ఇతరత్రా అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు పూర్తి సమాచారం, నివేదికలతో హాజరుకావాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది.తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి 15 మంది అధికారులతో జనవరి 2వ తేదీన కేంద్రం ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర జల్‌శక్తి శాఖ శుక్రవారం ఉత్తర్వు లు జారీ చేసింది. సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలోని కమిటీలో ఇరు రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున అధికారులు, కేంద్ర సంస్థల నుంచి నలుగురిని నియమించింది. మూడు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని కమిటీకి కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించింది. కేంద్ర జల సంఘం చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వం వహించే ఈ కమిటీలో తెలంగాణ నుంచి ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ ఆదిత్యానాథ్‌దాస్‌తోపాటు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా, ప్రత్యే క కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ అమ్జద్ హుస్సేన్, ఏపీ నుంచి ఆ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ప్రభుత్వ సలహా దారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ న ర్సింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం సీఈలను మెంబర్లుగా నియమించింది.

# బంగ్లాదేశ్‌లో 30 గంటల హైడ్రామాకు తెర
# నేటి నుంచే మళ్లీ బీపీఎల్ షురూ



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు డైరెక్టర్ నజ్ముల్ ఇస్లాం చేసిన ఒక వివాదాస్పద వ్యాఖ్య దేశంలో పెను దుమారాన్ని రేపింది. టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో భారత్, ఐసీసీతో ఇప్పటికే ఘర్షణ పడుతున్న బంగ్లా బోర్డుకు, సొంత ఆటగాళ్లే షాక్ ఇచ్చారు. జనవరి 14వ తేదీన మొదలైన ఈ గొడవ, గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. బోర్డు తమను అవమానిస్తోందని, ఆటగాళ్ల ప్రదర్శనను తక్కువ చేసి మాట్లాడుతోందని సీనియర్ ప్లేయర్లు లీగ్‌ను బహిష్కరించారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో బోర్డు దిగివచ్చి సదరు అధికారిపై చర్యలు తీసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. జనవరి 14 మధ్యాహ్నం ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బోర్డు డైరెక్టర్ నజ్ముల్ ఇస్లాం చేసిన వ్యాఖ్యలు అగ్గి రాజేసాయి. "వరల్డ్ కప్ ఆడకపోతే బోర్డుకు వచ్చే నష్టం ఏమీ లేదు, కేవలం ఆటగాళ్లకే మ్యాచ్ ఫీజులు రావు. ఇప్పటికే వారిపై కోట్లాది రూపాయలు ఖర్చు చేశాం.. కానీ వారు ఇస్తున్న ప్రదర్శన ఏమీ లేదు. బోర్డు ఏమైనా ఆ డబ్బును తిరిగి అడుగుతోందా?" అంటూ ఆయన వ్యంగ్యంగా మాట్లాడారు. ఈ మాటలు విన్న వెంటనే బంగ్లాదేశ్ క్రికెట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లేయర్లు ఏకమయ్యారు. నజ్ముల్‌ను బోర్డు నుంచి తొలగించకపోతే ఏ టోర్నీలోనూ ఆడేది లేదని తేల్చి చెప్పారు.ఆటగాళ్ల హెచ్చరికను బోర్డు మొదట తేలికగా తీసుకుంది. కానీ జనవరి 15న జరగాల్సిన మొదటి బీపీఎల్ మ్యాచ్‌కు ఆటగాళ్లు రాకపోవడంతో బోర్డుకు అసలు విషయం అర్థమైంది. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. నజ్ముల్ ఇస్లాంకు 48 గంటల షోకాజ్ నోటీసు ఇచ్చి చేతులు దులుపుకోవాలని బోర్డు చూసినా, ఆటగాళ్లు మాత్రం తగ్గలేదు. సీనియర్ ఆటగాళ్లంతా కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి తమ డిమాండ్లను మరోసారి వినిపించారు. దీంతో చేసేదేమీ లేక రెండో మ్యాచ్‌ను కూడా రద్దు చేసి, లీగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు బోర్డు ప్రకటించింది. ఇది అంతర్జాతీయ స్థాయిలో బంగ్లాదేశ్ క్రికెట్ పరువును తీసింది.వివాదం ముదురుతుండటంతో బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. నజ్ముల్ ఇస్లాంను ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పదవి నుంచి తొలగించింది. ఈ నిర్ణయంతో ఆటగాళ్లు కొంత శాంతించారు. గురువారం రాత్రి 11:45 గంటల సమయంలో ప్లేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ మిథున్, బోర్డు ప్రతినిధులు సంయుక్తంగా ప్రకటన చేశారు. దేశ క్రికెట్ ప్రయోజనాల దృష్ట్యా తాము సమ్మె విరమిస్తున్నామని, మళ్లీ మైదానంలోకి దిగుతామని ప్లేయర్లు ప్రకటించారు. నేటి నుంచి (జనవరి 16) బీపీఎల్ మ్యాచ్‌లు యథావిధిగా సాగనున్నాయి.

# దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సంచలనం
# మరో హ్యాట్రిక్ నమోదు



సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో సంచలనాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే లుంగి ఎంగిడి తొలి హ్యాట్రిక్ నమోదు చేయగా.. తాజాగా రెండో హ్యాట్రిక్ కూడా నమోదైంది. 2025-26 ఎడిషన్‌లో భాగంగా నిన్న (గురువారం) ప్రిటోరియా క్యాపిటల్స్, పార్ల్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో పార్ల్ రాయల్స్ బౌలర్ ఓట్నీల్ బార్ట్‌మన్() హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. బార్ట్‌మన్ హ్యాట్రిక్ సహా ఐదు వికెట్లు తీసి రాయల్స్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇదే ఎడిషన్‌లో కొన్ని రోజుల క్రితం ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న స్టార్ బౌలర్ లుంగి ఎంగిడి తొలి హ్యాట్రిక్ నమోదు చేశాడు.ప్రిటోరియా క్యాపిటల్స్, పార్ల్ రాయల్స్ మ్యాచ్ విషయానికి వస్తే..తొలుత బ్యాటింగ్ చేసిన క్యాపిటల్స్.. బార్ట్‌మన్(5 వికెట్లు)ధాటికి 19.1 ఓవర్లలో 127 పరుగులకే కుప్పకూలింది. హర్డస్ విల్యోన్, సికందర్ రజా తలో రెండు వికెట్లు సాధించగా.. ఫోర్టుయిన్ ఒక వికెట్ తీశాడు. ప్రిటోరియా బ్యాటర్లు షాయ్ హోప్ (25), డెవాల్డ్ బ్రెవిస్ (21), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (29), ఆండ్రీ రసెల్ (15) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.జోర్డన్ కాక్స్, లిజాడ్ విలియమ్స్, లుంగి ఎంగిడి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని రాయల్స్(15.1 ఓవర్లలో ఛేదించింది. రూబిన్ హెర్మన్ (46) తృటిలో అర్ధ సెంచరీ చేజార్చుకున్నాడు. డాన్ లారెన్స్ (41), డేవిడ్ మిల్లర్(28లి) రాయల్స్ విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ప్రిటోరియా బౌలర్లలో లిజాడ్ విలియమ్స్ 2, ఎంగిడి, పీటర్స్ తలో వికెట్ తీశారు.

# మరో మైలురాయి తాకిన రోహిత్ శర్మ



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇప్పటికే అనేక ఘనతలు సాధించిన హిట్ మ్యాన్ మరో అరుదైన మైలురాయిని(=శీష్ట్రత్ రాష్ట్రుతీఘ్మ తీవఏశీతీం ాంఖ్య)దాటాడు. రాజ్‌కోట్ వేదికగా న్యూజిలాండ్‌తో నిన్న (జనవరి 14) జరిగిన రెండో వన్డేలో ఈ ఫీట్‌ను సాధించాడు. ఆసియా ఖండంలో 7000 (ప్రస్తుతం 7,019) వన్డే పరుగులు పూర్తి చేసుకున్నఏడో బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. 162 ఇన్నింగ్స్ లో ఈ మైలు రాయిని రోహిత్ అందుకున్నాడు. రోహిత్ కంటే ముందు క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, మిస్టర్ కూల్ ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, శ్రీలంక స్టార్ ప్లేయర్లు కుమార సంగక్కర, సనత్ జయసూర్య, మహేళ జయవర్ధనే వన్డేల్లో ఆసియాలో ఏడు వేల పరుగుల మైలురాయిని తాకారు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే... తొలి వన్డేలో అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు..రాజ్ కోట్‌వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో చుక్కెదురైంది. న్యూజిలాండ్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఓటమిని చూవిచూసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా.. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (112 నాటౌట్) సూపర్ సెంచరీతో చెలరేగాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56) అర్ధ సెంచరీతో రాణించాడు. కివీస్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్ 3, జెమీసన్, ఫోక్స్, లెనాక్స్, బ్రేస్‌వెల్ తలో వికెట్ తీశారు.అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్.. 47.3 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. డారిల్ మిచెల్ (131 నాటౌట్) అద్భుతమైన సెంచరీతో న్యూజిలాండ్ విజయంలో కీలపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు ఎంత శ్రమించినా మిచెల్, యంగ్‌ను ఔట్ చేయలేకపోయారు. హర్షిత్, ప్రసిద్ధ్ మాత్రమే తలో వికెట్ తీశారు. కాగా, ఈ సిరీస్‌లో నిర్ణయాత్మక మూడో వన్డే ఇండోర్ వేదికగా జనవరి 18న జరుగనుంది.

# ఓ మిడిల్ క్లాస్ వ్యక్తి 5 ఏళ్లలో కోటీశ్వరుడిగా మారొచ్చు



రాబోయే బడ్జెట్‌లో రైల్వేకు కేటాయింపులు భారీగా ఉంటాయని చర్చలు సాగుతున్నాయ్. బడ్జెట్‌లో రైల్వేలకు కేటాయింపులు గణనీయంగా పెరిగే అవకాశం ఉండడంతో, ఈ రంగంలోని స్టాక్స్‌పై పెట్టుబడిదారులు దృష్టి సారిస్తున్నారు. భవిష్యత్తులో రైల్వే రంగంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుని అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వందేభారత్ రైళ్ళు, ట్రాక్‌ల ఆధునీకరణ, రైల్వే ప్లాట్‌ఫామ్‌ల అభివృద్ధి, ప్రైవేట్ రైళ్ల రాకతో ఈ రంగం వృద్ధికి తోడ్పడుతున్నాయి. 2026-27 నాటికి భారత రైల్వే రూపురేఖలు పూర్తిగా మారే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక పెట్టుబడికి అనుకూలమైన కొన్ని రైల్వే స్టాక్స్‌ను బిజినెస్ నిపుణులు సూచిస్తున్నారు. జూపిటర్ వాగన్స్, రైల్‌టెల్, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్ఎఫ్‌సీ), రైల్ వికాస్ నిగమ్, టిటాగర్ రైల్, బిఈఎమ్ఎల్, టెక్స్మో రైల్, ట్రాన్స్‌జిల్ లైటింగ్, ఐఆర్‌సిటిసి లాంటి కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ కంపెనీలు రైల్వే రంగానికి అవసరమైన బోగీలు, ఫైనాన్సింగ్, మౌలిక సదుపాయాల కల్పన, సిగ్నలింగ్ వ్యవస్థలు, ఇంజిన్‌లు లాంటి వివిధ సేవలను అందిస్తున్నాయి. బడ్జెట్ కేటాయింపులు, ప్రభుత్వ విధానాలు ఈ స్టాక్స్‌పై గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తాయి. దీర్ఘకాలిక లక్ష్యాలతో పెట్టుబడి పెట్టాలనుకునేవారు ఈ కంపెనీల పనితీరును పరిశీలించాలని సూచిస్తున్నారు. కాగా, ఏదైనా స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలంటే.. ముందుగా నిపుణుడి సలహాలు తీసుకోవడం ముఖ్యమని అంటున్నారు.

# మీరు బంగారంలో పెట్టుబడి పెడుతున్నారా?
# ఈ పొరపాటు చేస్తే రాబడిలో 50 శాతం నష్టమే!



బంగారం ధర ఆకాశాన్ని అంటుతోంది. గత ఏడాదిలోనే బంగారం దాదాపు 80% మంచి రాబడిని అందించింది. అంటే గత ఏడాది ఎవరైనా రూ. లక్ష విలువైన బంగారాన్ని కొనుగోలు చేస్తే, దాని విలువ ఇప్పుడు దాదాపు రూ. 1.80 లక్షలకు పెరిగింది. ఈ సమయంలో బంగారం కంటే ఎక్కువ రాబడిని అందించే ప్రత్యామ్నాయం చాలా తక్కువ. ఈ బూమ్‌ను ఉపయోగించుకోవడానికి చాలా మంది బంగారంలో తమ పెట్టుబడులను పెంచుతున్నారు. కానీ మీరు తప్పుడు పద్ధతిలో బంగారు పెట్టుబడి ఎంపికను ఎంచుకుంటే పన్ను కారణంగా మీ మొత్తం రాబడిలో 30 నుండి 50% కోల్పోయే ప్రమాదం ఉందని మీకు తెలుసా?బంగారంలో పెట్టుబడి పెట్టడం అంటే ఇకపై నగలు, నాణేలు లేదా బార్లు కొనడానికి మాత్రమే పరిమితం కాదు. నేడు బంగారంలో పెట్టుబడి పెట్టడానికి ఇంకా చాలా ఎంపికలు ఉన్నాయి. బంగారు జుఖీలు, డిజిటల్ బంగారం, బంగారు బాండ్లు వంటి ఎంపికలు సాంప్రదాయ పెట్టుబడి పద్ధతులను, రాబడిని పూర్తిగా మార్చాయి. ఈ బంగారు ఎంపికలు సురక్షితంగా ఉంచడంలో ఇబ్బందిని తొలగిస్తాయి. లాభాలపై పన్ను భౌతిక బంగారం కంటే చాలా తక్కువగా ఉంటుంది. అందుకే ఈ బంగారు ఎంపికలు మరింత ప్రాచుర్యం పొందుతున్నాయి. మీరు బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకు ంటే మీకు ఏ రకమైన బంగారం ఉత్తమమో అర్థం చేసుకుందాం.బంగారు బాండ్లు అత్యంత ప్రయోజనకర మైనవి:బంగారంలో పెట్టుబడి పెట్టడానికి అవి ఉత్తమ ఎంపికగా పరిగణిస్తారు. వాటికి కొన్ని షరతులు ఉన్నప్పటికీ, బంగారం నుండి మంచి రాబడిని సంపాదించడమే మీ లక్ష్యం అయితే, ఈ ఎంపికను కోల్పోకండి. సావరిన్ బంగారు బాండ్లు 2.5% వార్షిక వడ్డీ రేటును కూడా అందిస్తాయి. ఇది బంగారం ధర పెరుగుదల నుండి వచ్చే లాభం నుండి వేరుగా ఉంటుంది. విశేషమైన విషయం ఏమిటంటే మీరు మీ బంగారాన్ని లేదా మెచ్యూరిటీ తర్వాత దాని విలువను ఉపసంహరించుకున్నప్పుడు మీరు ఎటువంటి మూలధన లాభాల పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ బాండ్ 8 సంవత్సరాల మెచ్యూరిటీ వ్యవధిని కలిగి ఉంటుంది, ఆ తర్వాత మీరు మీ పూర్తి రాబడిని ఉపసంహరించుకోవచ్చు. అయితే మీ స్లాబ్‌ను బట్టి 2.5% వార్షిక వడ్డీపై మీకు పన్ను విధిస్తారు. మెచ్యూరిటీకి ముందు మీరు బాండ్‌ను రీడీమ్ చేసుకుంటే మీరు ఒక సంవత్సరం లోపు మీ స్లాబ్ ప్రకారం పన్ను చెల్లించాలి. ఆ తర్వాత 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను విధిస్తారు.గోల్డ్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్‌లుబంగారంలో పెట్టుబడి పెట్టడానికి రెండవ ఉత్తమ మార్గం గోల్డ్ ఈటీఎఫ్‌లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్‌ల ద్వారా. మీరు 12 నెలల పాటు ఉంచిన తర్వాత జుఖీని విక్రయిస్తే, మీరు 12.5% ??ప్రత్యక్ష దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటారు. మీరు 24 నెలల పాటు బంగారు మ్యూచువల్ ఫండ్‌ను కలిగి ఉంటే మీరు దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటారు. మీరు రెండు ఎంపికలను నిర్ణీత కాలానికి ముందు విక్రయిస్తే మీరు స్వల్పకాలిక మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటారు. ఇది మీ స్లాబ్‌ను బట్టి మారవచ్చు. దీని అర్థం మీరు 30% అధిక స్లాబ్‌లోకి వస్తే, మీరు రాబడిపై 30% పన్నుకు లోబడి ఉంటారు.మీరు బంగారు ఆభరణాలు, నాణేలు లేదా బార్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటే అది రాబడి పరంగా సరైన ప్లాన్ కాదని గుర్తించుకోండి. మొదట మీరు భౌతిక బంగారాన్ని కొనుగోలు చేసేటప్పుడు 3% +ూ చెల్లించాలి. ఇంకా మీరు డిజిటల్ బంగారాన్ని కొనుగోలు చేస్తే, మీరు 3% +ూ కూడా చెల్లించాలి. మీరు దానిని 24 నెలలు ఉంచి ఆపై విక్రయిస్తే, మీరు లాభంపై 12.5% ??దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటారు. మీకు ఇండెక్సేషన్ ప్రయోజనం కూడా లభించదు. మీరు తక్కువ వ్యవధి తర్వాత దానిని విక్రయిస్తే మీరు మీ స్లాబ్ ఆధారంగా పన్ను చెల్లించాలి. ఇది 30% వరకు పెరగవచ్చు.

# ఒకరికి పంపబోయి ఎవరికో డబ్బు పంపారా




డిజిటల్ చెల్లింపుల యుగంలో , ఆన్‌లైన్ బ్యాంకింగ్ మన డైలీ లైఫ్‌ను చాలా ఈజీ చేశాయి. ఇప్పుడు డబ్బును ఎక్కడికైనా సెకన్లలో పంపవచ్చు. కానీ ఈ వేగంతో ఒక సమస్య కూడా పెరిగింది. కొంతమంది తొందర్లలో ఒకరికి పంపాల్సిన డబ్బుని వేరే ఎవరికో గుర్తు తెలియని నంబర్‌కు పంపుతున్నారు. ఆ తర్వాత చూసుకొని కంగారు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో ఏం చేయాలి? మన డబ్బులు పోయినట్టేనా అంటే కాదు. మన డబ్బులు మనకు తిరిగి వస్తాయి. అందుకోసం ఇలా చేయాలి.ఉపయోగించి చెల్లింపు చేసి ఉంటే, ముం దుగా ఆ యాప్ కస్టమర్ సర్వీస్‌ను సంప్రదించండి. యాప్ సహాయం, మద్దతు లేదా సమస్యను నివేదించు ఎంపికలను అందిస్తుంది. తప్పు లావాదేవీని ఎంచుకుని ఫిర్యాదును దాఖలు చేయండి. ఫిర్యాదును దాఖలు చేసేటప్పుడు, మీరు లావాదేవీ నంబర్, తేదీ, మొత్తం వంటి వివరాలను అందించాలి. ఈ సమాచారం ఆధారంగా, యాప్ కస్టమర్ సర్వీస్ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా వాపసు అభ్యర్థనను సమర్పిస్తుంది.యాప్‌తో మాట్లాడిన తర్వాత కూడా మీకు పరిష్కారం దొరకకపోతే, తదుపరి దశ మీ బ్యాంకును సంప్రదించడం. మీరు బ్యాంక్ కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేయవచ్చు లేదా మీ సమీప శాఖను సందర్శించి లిఖితపూర్వక ఫిర్యాదును దాఖలు చేయవచ్చు. బ్యాంక్ ద్వారా వివాదాన్ని నమోదు చేసి, రివర్సల్ ప్రక్రియను ప్రారంభించవచ్చు.చీూజ× హెల్ప్‌లైన్‌ప్రత్యామ్నాయంగా మీరు 1800-120-1740 నంబర్‌లో నేరుగా హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వెబ్‌సైట్‌లో వివాద పరిష్కార యంత్రాంగం విభాగం ద్వారా ఆన్‌లైన్ ఫిర్యాదు ఎంపిక కూడా అందుబాటులో ఉంది. ఇక్కడ, మీరు లావాదేవీ నంబర్, పంపిన మొత్తం, రెండు ఖూ× ×ణల వంటి వివరాలను అందించాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, తప్పు లావాదేవీ జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం వల్ల వాపసు పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. అందువల్ల మీరు లోపాన్ని గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా యాప్, బ్యాంక్ లేదా చీూజ×ని సంప్రదించడం ఉత్తమం. డిజిటల్ చెల్లింపుల విషయంలో అప్రమత్తత చాలా అవసరం, కానీ పొరపాటు జరిగినప్పటికీ, సరైన విధానాలను అనుసరించడం వల్ల నష్టాలను నివారించవచ్చు.

# 45 ఏళ్ల వయసులో నా డైట్ సీక్రెట్ ఇదే




సింగర్ స్మిత, మసక మసక ఆల్బమ్‌తో మళ్లీ పాప్ సంగీతంలోకి అడుగుపెట్టి అందరి దృష్టిని ఆకర్షించారు. మసక మసక పాట అనూహ్యంగా విజయవంతమైందని, విజువల్స్, మ్యూజిక్ ట్రీట్‌మెంట్ చాలా ప్రత్యేకంగా ఉన్నాయని స్మిత అన్నారు. మసక మసక పాట అనుకోకుండా పుట్టి, అద్భుతమైన విజయాన్ని సాధించిందని స్మిత తెలిపారు. ఈ పాట విజువల్ ట్రీట్‌మెంట్, మ్యూజిక్ ట్రీట్‌మెంట్ కొత్తదనాన్ని అందించాయని, అందుకే ప్రేక్షకులు బాగా ఆదరించారని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పాట రీఎంట్రీకి బలమైన వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. బిగ్ బాస్ షోలో స్మిత కనిపించడంపై ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిందని, అక్కినేని నాగార్జున ఆమెపై చేసిన ప్రశంసలను ఆమె గుర్తుచేసుకున్నారు. నాగార్జున తన మ్యూజిక్ వీడియోను చూసి, "ఈ పాట పెద్ద హిట్ అవుతుంది. మీ వాయిస్ మునుపటి కన్నా మెరుగ్గా ఉంది" అని ప్రశంసించారని తెలిపారు.తన వెయిట్ లాస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయని స్మిత అన్నారు. తన శరీరం, జీవనశైలికి తగ్గట్టుగా ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ పద్ధతిని పాటిస్తున్నానని తెలిపారు. పొద్దున్నే తినకుండా, మధ్యాహ్నం మాత్రమే ఒక మీల్ తీసుకుంటానని, ఇది తన కడుపుకు విశ్రాంతినిస్తుందని చెప్పారు. మజిల్ పెంచడం, కొవ్వు తగ్గించడంపై దృష్టి సారించాలని, తనలాంటి శాకాహారులకు (వెజిటేరియన్లకు) ప్రోటీన్ తీసుకోవడం ఒక సవాలు అని తెలిపారు. కనీసం 50 కిలోల బరువు ఉంటే 50 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలని ఆమె సూచించారు, కానీ తాను అంత ప్రోటీన్‌ను తీసుకోవడం లేదని తెలిపారు. కార్బోహైడ్రేట్లు, రిఫైన్డ్ ఆయిల్స్‌ను తగ్గించడం వల్ల శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గుతుందని తాను గ్రహించినట్లు చెప్పారు. ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం కోసమే బరువు తగ్గడం ముఖ్యమని, ఇది కేవలం అందం కోసమే కాదని అన్నారు.పాప్ అనేది పాపులర్ సంగీతమని, దానిలో ఫోక్, రాక్, ర్యాప్ వంటి విభిన్న జానర్‌లను కూడా మిళితం చేయవచ్చని తెలిపారు. పాప్ సంగీత వీడియోలకు విజువల్స్, , ప్రతీ డీటెయిల్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యమని స్మిత అన్నారు.

# చెప్పులు లేవు తినడానికి తిండిలేదు తల్లి గాజులతో14 ఏళ్లకే వ్యాపారం





డబ్బులు ఎవ్వరికీ ఊరికే రావు అనే డైలాగ్ గుర్తుకువస్తారు ఆయన.. తన బిజినెస్ కు తానే బ్రాండ్ అంబాసిడర్.. ఎన్నో రకాల యాడ్స్ తో ప్రేక్షకులను ఆకర్షిస్తున్నారు.. ఆయనే లలితా జ్యువెలర్స్ అధినేత డా. ఎం. కిరణ్ కుమార్. లలిత జ్యులరీ యాడ్స్ ద్వారా బాగా పాపులర్ అయ్యారు కిరణ్ కుమార్. ఈయన యాడ్స్ లో తోప్ అనే చెప్పాలి. కొత్త కొత్త ఐడియాలతో యాడ్స్ చేస్తూ ఆకట్టుకుంటున్నారు కిరణ్ కుమార్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కిరణ్ కుమార్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. చిన్నతనంలో తన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొందని కిరణ్ కుమార్ పంచుకున్నారు. ఏమీ లేని స్థాయి నుంచి ఇప్పుడు లలితా జ్యువెలర్స్ అధినేతగా ఎదిగారు కిరణ్.ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి చెప్పులు వేసుకోలేదని.. ఆయన చనిపోయేంత వరకూ కూడా తన తండ్రి చెప్పులు వేసుకోలేదని తెలిపారు. ఇంట్లో భోజనానికి కూడా డబ్బులు లేని రోజులు చాలా ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. 8 సంవత్సరాల వయసులోనే డబ్బు విలువ, ఆకలి కష్టాలను చూశాను అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తిండి గురించి మాట్లాడుకుంటున్నప్పుడు విన్న మాటలు ఆయనను ఎంతగానో ప్రభావితం చేశాయని తెలిపారు. అటువంటి పరిస్థితుల మధ్య 14 ఏళ్లకే వ్యాపారంలోకి అడుగుపెట్టా అని తెలిపారు కిరణ్ కుమార్.అలాగే ఆయన మాట్లాడుతూ.. తన వ్యాపారాన్ని 65 గ్రాముల బంగారంతో ప్రారంభించా అని తెలిపారు. తన తల్లి గాజులను కుదవ పెట్టకుండా, వాటిని కరిగించి ఆ బంగారంతోనే హెూల్‌సేల్ వ్యాపారం మొదలుపెట్టా అని తెలిపారు. కేవలం 19 ఏళ్ల వయసుకే ఆయన కోటీశ్వరుడు అయ్యారు. తన చిన్న వయసులోనే ఈ స్థితికి చేరుకోవడానికి కారణం, తన బాల్యంలో ఎదుర్కొన్న కష్టాలే అని ఆయన స్పష్టం చేశారు. కిరణ్ కుమార్ డబ్బును, ఆకలిని తన గురువులుగా భావిస్తా అన్నారు. డబ్బు లేనప్పుడే దాని విలువ తెలుస్తుందని, ఆకలితో ఉన్నప్పుడే ఆహారం విలువ అర్థమవుతుందని ఆయన చెప్పారు. డబ్బు ఉన్నవాళ్లు దాన్ని తేలికగా తీసుకుంటారని, కానీ డబ్బును గౌరవించని వాళ్లు చాలా కష్టపడతారని అన్నారు. సమాజంలో కూడా డబ్బును చూసే మనుషులను గౌరవిస్తారని, ఇది నేటి వాస్తవ పరిస్థితి అని ఆయన అన్నారు. ప్రతిరోజు కేవలం 4-5 గంటలు మాత్రమే నిద్రపోతూ, మిగిలిన సమయం అంతా పనికే అంకితం చేస్తానని కిరణ్ కుమార్ తెలిపారు. తన గతాన్ని, కష్టాలను ఎప్పుడూ మర్చిపోకుండా, ప్రతిరోజూ దానిని గుర్తుంచుకుంటూనే ముందుకు సాగడమే తన విజయ రహస్యమని ఆయన అన్నారు.

# ఆ భయంతో సీరియల్స్ మానేసింది కట్ చేస్తే నెట్టింట అందాల రచ్చ



ఒకప్పుడు బుల్లితెరపై అమాయకమైన నటనతో.. అందంతో ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. తక్కువ సమయంలోనే విపరతీమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఒకటి రెండు సీరియల్స్ ద్వారా అలరించిన ఈ అమ్మడు.. ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం అందాల రచ్చ చేస్తుంది. తాజాగా ఆమె షేర్ చేసిన గ్లామరస్ ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో సీరియల్స్ చూసేవారి సంఖ్య గురించి చెప్పక్కర్లేదు. హీరోహీరోయిన్లకు మించిన పాపులారిటి.. ఇప్పుడు సీరియల్ తారలకు ఉంటుంది. సహజ నటన, ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్ తో చిన్న వయసులోనే స్టార్ స్టేటస్ సాధించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో సీరియల్స్ చూసేవారి సంఖ్య గురించి చెప్పక్కర్లేదు. హీరోహీరోయిన్లకు మించిన పాపులారిటి.. ఇప్పుడు సీరియల్ తారలకు ఉంటుంది. సహజ నటన, ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్ తో చిన్న వయసులోనే స్టార్ స్టేటస్ సాధించింది.ఆ నటి మరెవరో కాదు... ప్రియాంక జైన్. మౌనరాగం సీరియల్ ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత జానకి కలగనలేదు సీరియల్ ద్వారా మరింత ఫేమస్ అయ్యింది. తక్కువ సమయంలోనే తన నటనతో ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ఆ నటి మరెవరో కాదు... ప్రియాంక జైన్. మౌనరాగం సీరియల్ ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత జానకి కలగనలేదు సీరియల్ ద్వారా మరింత ఫేమస్ అయ్యింది. తక్కువ సమయంలోనే తన నటనతో ప్రేక్షకుల మనసు గెలుచుకుంది.ఆ తర్వాత బిగ్ బాస్ తెలుగు 7లో పాల్గొని టాప్ 5గా నిలిచింది. ఈ షో నుంచి బయటకు వచ్చిన తర్వాత ప్రియాంక సీరియల్స్ మానేసింది. తన ప్రియుడు శివశంకర్ తో కలిసి సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరల్ గా మారాయి. ఆ తర్వాత బిగ్ బాస్ తెలుగు 7లో పాల్గొని టాప్ 5గా నిలిచింది. ఈ షో నుంచి బయటకు వచ్చిన తర్వాత ప్రియాంక సీరియల్స్ మానేసింది. తన ప్రియుడు శివశంకర్ తో కలిసి సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరల్ గా మారాయి.తన కెరీర్ ముందుగా మోడలింగ్ ద్వారా ప్రారంభమైందని.. ఆ సమయంలో తన హైట్ గురించి నెగిటివ్ కామెంట్స్ వచ్చాయని.. కొందరు మాత్రమే ప్రోత్సహించారని తెలిపింది. సీరియల్స్ వల్లే తనకు అసలై గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. తన కెరీర్ ముందుగా మోడలింగ్ ద్వారా ప్రారంభమైందని.. ఆ సమయంలో తన హైట్ గురించి నెగిటివ్ కామెంట్స్ వచ్చాయని.. కొందరు మాత్రమే ప్రోత్సహించారని తెలిపింది. సీరియల్స్ వల్లే తనకు అసలై గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది.సీరియల్స్ మానేయడానికి గల కారణం చెప్పింది. సీరియల్స్ చేస్తే ఒకే రోల్ లో బందీ అయిపోతామనే భయం ఉందని.. సరైన డేట్స్, టైం దొరకదని.. సీరియల్ క్యారెక్టర్లకే పరిమితమైపోతామన్న భావనతోనే సీరియల్స్ చేయడం లేదని తెలిపింది సీరియల్స్ మానేయడానికి గల కారణం చెప్పింది. సీరియల్స్ చేస్తే ఒకే రోల్ లో బందీ భయం ఉందని.. సరైన డేట్స్, టైం దొరకదని.. సీరియల్ క్యారెక్టర్లకే పరిమితమైపోతామన్న భావనతోనే సీరియల్స్ చేయడం లేదని తెలిపింది

## 25 సినిమాలు చేస్తే 3 హిట్లు, 2 యావరేజ్



టాలీవుడ్ లో చాలా మంది కుర్ర హీరోలు సత్తా చాటుతున్నారు. కొత్త కొత్త సినిమాలతో, కథలతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటూ మంచి విజయాలను అందుకుంటున్నారు. అయితే ఓ హీరో మాత్రం సక్సెస్ కోసం చాలా కాలం ఎదురుచూశాడు. వరుసగా సినిమాలు చేసినా అవి ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 25 సినిమాలు చేశాడు ఈ యంగ్ హీరో కానీ అందులో మూడు సినిమాలు మాత్రమే విజయం సాధించాయి. రెండు సినిమాలు యావరేజ్ గా నిలిచాయి. దాదాపు 13ఏళ్ల తర్వాత ఇటీవలే హిట్ అందుకున్నాడు. ఇంతకూ ఆ యంగ్ హీరో ఎవరో తెలుసా.?ప్రేమకావాలి సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు ఆది సాయి కుమార్. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నడు. ప్రేమకావాలి సినిమా హిట్ తర్వాత వంటనే లవ్లీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. వరుసగా రెండు విజయాలను అందుకొని ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యాడు ఆది సాయి కుమార్. కానీ ఆతర్వాత ఆది నటించిన సినిమాలు ప్రేక్షకులను నిరాశపరిచాయి. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ అవి బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి.అయినా కూడా ఆది వెనకడుగు వేయకుండా సినిమాలు చేస్తూనే ఉన్నాడు. చూస్తూ చూస్తూనే 24 సినిమాలు పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే ఇటీవలే తన 25వ సినిమా శంబాలా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. శంబాలా సినిమా మంచి విజయాన్ని అందుకుంది. మైథలాజికల్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో చాలాకాలం తర్వాత హిట్ రుచి చూశాడు ఆది సాయి కుమార్. ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. అలాగే ఇందులో అర్చన అయ్యర్ కథానాయికగా నటించింది. త్వరలోనే ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఆహాలో ఈ సినిమా ఈనెల 22 నుంచి అందుబాటులోకి రానుంది.

## కొడుకు సినిమాల్లోకి ఎంట్రీ



టాలీవుడ్ నటుడు సునీల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. హాస్యనటుడి నుండి హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించారు. ప్రస్తుతం పాన్-ఇండియా స్టార్‌గా అనేక భాషా చిత్రాలతో బిజీగా ఉన్నారు. అయితే సునీల్ సినిమాల సంగతి పక్కన పెడితే.. తన పర్సనల్ లైఫ్ గురించి ఎప్పుడూ ఎక్కడ బయటపెట్టరు. అలాగే సునీల్ భార్య, పిల్లలు సైతం సోషల్ మీడియాకు దూరంగా ఉంటారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో సునీల్ మాట్లాడుతూ తన కుటుంబం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన భార్య శృతి, పిల్లలు కావ్య కుందన, దుష్యంత్‌ల గురించి పంచుకున్నారు. తన సినీ కెరీర్‌లో హాస్యనటుడి నుండి హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా అనేక మలుపులు తిరిగిందని.. ఈ మార్పులను తాను వ్యక్తిగతంగా తీసుకోలేదని, కేవలం పాత్రలను మాత్రమే చూస్తానని చెప్పుకొచ్చారు. పుష్ప 2, సాయి ధరమ్ తేజ్ విరూపాక్ష వంటి తెలుగు చిత్రాలతో పాటు రజనీకాంత్ జైలర్, శివకార్తికేయన్ మహావీరుడు, విశాల్ మార్క్ ఆంటోనీ, కార్తి జపాన్ వంటి తమిళ చిత్రాలతో ఆయన క్రేజ్ మరింత పెరిగిపోయింది.సునీల్ తన కెరీర్‌లో తమిళ చిత్రాలలో కూడా నటిస్తున్నట్లు తెలిపారు. భాషాపరంగా ఉన్న అడ్డంకులను అధిగమించి, ఆయా పాత్రల కోసం మాండలికాలను నేర్చుకుంటున్నానని చెప్పారు. పుష్ప చిత్రంలో చిత్తూరు స్లాంగ్ నేర్చుకోవడం దీనికి నిదర్శనమన్నారు. మధురై తమిళం వంటి కఠినమైన మాండలికాలను కూడా నేర్చుకుంటూ, తమిళంలో హీరోగా అవకాశాలు వస్తున్నాయని, ఇది నటనకు ఎలాంటి సరిహద్దులు లేవని నిరూపిస్తుందని సునీల్ అన్నారు. నవ్వించడం అనేది సిక్స్ ప్యాక్ కంటే చాలా కష్టమైన పని అని, ఈ డిజిటల్ యుగంలో ప్రజలను నవ్వించడం మరింత సవాలుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.దర్శకుడు త్రివిక్రమ్‌తో తన స్నేహం గురించి మాట్లాడుతూ, త్రివిక్రమ్‌ను తాను గురూజీ అని పిలుస్తానని చెప్పారు. త్రివిక్రమ్‌కు ఎన్నో విషయాలపై లోతైన జ్ఞానం ఉందని, ఎవరికైనా సందేహాలుంటే వాటిని స్పష్టంగా వివరించగల గురు స్వభావం ఆయనలో ఉందని సునీల్ పేర్కొన్నారు. పంజాగుట్టలోని హిందీ నగర్‌లో చిన్న రూమ్ నుండి ఇద్దరి ప్రయాణం ప్రారంభమైందని, వారి స్నేహం దైవసంకల్పమని ఆయన అన్నారు.తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తన భార్య పేరు శృతి అని, తన కుమార్తె కావ్య కుందన 10వ తరగతి చదువుతుందని, కుమారుడు దుష్యంత్ 6వ తరగతి చదువుతున్నాడని సునీల్ వెల్లడించారు. తనది ఉమ్మడి కుటుంబమని, దేవుడి దయ వల్ల తాను సుస్థిరమైన జీవితాన్ని గడుపుతున్నానని, చాలా సంతోషంగా ఉన్నానని తెలిపారు. తన కెరీర్‌కు ఎటువంటి పరిమితులు లేవని, వచ్చిన అవకాశాలను ఆస్వాదిస్తానని అన్నారు.

# అందుకే వెంకటేశ్‌తో నటించలేదు




ఖుష్బూ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఒకప్పుడు దక్షిణాదిలో వరుస హిట్స్ అందుకుంది. అప్పట్లో ఆమెకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఆమె అందానికి, నటనకు యూత్ ఫిదా అయ్యారు. ఏకంగా ఆమెకు గుడి కట్టారు. అప్పట్లో హీరోయిన్ గా అలరించిన ఖుష్బూ.. ఇప్పుడు సహాయ నటిగా రాణిస్తున్నారు. ఇదెలా ఉంటే.. గతంలో వెంకటేశ్ నటించిన ఓ సూపర్ హిట్ సినిమాలో ముందుగా తనకే ఛాన్స్ వచ్చిందనొ కానీ తాను కొన్ని కారణాలతో ఆ సినిమాను వదులుకున్నట్లు తెలిపింది. కొన్ని రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో తన లైఫ్, పర్సనల్ విషయాలతోపాటు కెరీర్ గురించి ఆసక్తకిర విషయాలు వెల్లడించింది.ఎక్కువ మంది చదివినవి: : వెయ్యి కోట్లు పోగొట్టుకున్నాను.. ఇప్పుడు నా దగ్గర ఉన్న ఆస్తి ఇంతే.. జగపతి బాబు కామెంట్స్..వెంకటేశ్ నటించిన కలియుగ పాండవులు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఖుష్బూ. ఈ సినిమాకు తనను వెంకీ సిఫార్స్ చేశారని అన్నారు. హిందీలో ఓ సినిమాలో తనను చూసి ఎంపిక చేశారని.. ఆ తర్వాత నాగార్జున, బాలకృష్ణ, చిరంజీవితో నటించే అవకాశాలు వచ్చాయని.. అప్పటికే తను తమిళంలో బిజీ అయినట్లు తెలిపారు. అదే సమయంలో తెలుగు సినిమా పరిశ్రమ హైదరాబాద్ షిఫ్ట్ అయ్యిందని తెలిపింది.ఎక్కువ మంది చదివినవి: ఁతీవఅఁఆఅస్త్ర రాశీఅస్త్ర : 25 ఏళ్లుగా యూట్యూబ్?ను ఊపేస్తున్న సాంగ్.. 90'ం యూత్?కు ఇష్టమైన పాట.. ఇప్పటికీ ట్రెండింగ్..అలాగే వెంకటేశ్ నటించిన చంటి సినిమా కూడా తానే చేయాలని.. కానీ డేట్స్ కుదరలేదని తెలిపింది. చంటి సినిమా చేయాలంటే తమిళంలో రెండు సినిమాలు వదులుకోవాలని.. ఒక సినిమా రజినీకాంత్, మరో సినిమా కమల్ హాసన్ అని.. అందుకే ఆ సినిమా వదులుకోలేకపోయినట్లు తెలిపింది. అందుకే తాను చంటి సినిమా చేయలేదని అన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794